


అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 05 జులై 2023

11న శీత్లా(దాటుడు) పండుగ జరుపుకుకోవాలి

నవతెలంగాణ-చివ్వెంల

గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలు అతి పవిత్రంగా ఉంటాయని, పూజించడం, ప్రేమించడం గిరిజనుల ప్రత్యేకత అని అలాగే పండుగ సందర్భాల్లో పశువులను అలంకరించడం గిరిజన జాతి పూర్వికులు నుండి ఆనవాయితీగా వస్తుందని, ఈనెల 11న శీత్లాపండుగను గిరిజనులంతా ఘనంగా జరుపుకోవాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షులు భూక్యా నాగునాయక్ కోరారు.ప్రతి సంవత్సరం పెద్ద పూసాల కార్తీ మొదటి లేదా రెండవ మంగళవారం గిరిజన జాతి శోభ ఉండే విధంగా గిరిజనుల ఐక్యతను చాట్టే విధంగా గిరిజనులు అందరూ పెద్దఎత్తున జరుపుకునే సంప్రదాయ పండుగలలో శీత్లాపండుగ అతి పవిత్రమైనదిగా భావిస్తారన్నారు. ఈ నెల 11న జరుపుకోవాలని, గిరిజనులు జరుపుకునే పండుగలలో శీత్లాపండుగ మొదటి పండుగ కావడం విశేషమని పేర్కొన్నారు.

జెడ్పీ 4వ స్థాయి సంఘం సమావేశం

నవతెలంగాణ- భువనగిరి

జెడ్పీకార్యాలయంలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం 4 వ స్థాయి సంఘం (విద్యా , వైద్య సేవలు) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఈఓ సిహెచ్.కృష్ణారెడ్డి , జెడ్పీటీసీ కుడుదుల నగేష్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జెడ్పీచైర్మెన్ సందీప్ రెడ్డి నాలుగేండ్లు పూర్తి

జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పదవీ కాలాన్ని నాలుగేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సీఈఓ సిహెచ్ కృష్ణారెడ్డి ,డిప్యూటీ అధికారి బి.శ్రీనివాస్ , ఆలేరు జెడ్పీటీసీ కుడుదుల నగేష్ సందీప్ రెడ్డిని ఘనంగా సన్మానించారు మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు జడ్పీటీసీలబిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం పోరాడుదాం

- కేంద్ర మత ఉన్మాదపు చర్యలకు పాల్పడుతుంది
- రాష్ట్రంలో పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య బలిదానం వృథా కాదని అతని ఆశయ సాధన కోసం పాటుపడుదామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం పెద్ద బండ ఎఫ్‌సీఐ ఫంక్షన్ హాల్లో ఆ పార్టీ జిల్లా క్లాసుల సందర్భంగా దొడ్డి కొమరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దున్నేవాడికే భూమి కావాలని వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలు, జమీందారుల, జాగీదారుల ఆగడాలని ఎదిరించి ఎర్రజెండా నాయకత్వంలో పోరాడారన్నారు. శిస్తూ వసూలుకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం అర్పించారని నైజాం నిరంకుశత్వాలకు వ్యతిరేకంగా జరిగిన పోరులో దొడ్డి కొమురయ్య అమరుడయ్యాడన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ చేసిందని, 3 వేల గ్రామాలు విముక్తి కాబడినాయని సుమారు 4వేల మంది కార్యకర్తలు బలిదానం గావించారని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని తీసుకొని భవిష్యత్తు ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. నేడు రాజకీయాలలో కులం, మతం, ప్రాంతం భేదం అనే విచ్ఛిన్నకర ఉద్యమాలు ముందుకు వస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం మత ఉన్మాదపు చర్యలకు పాల్పడుతూ ప్రజలను చీల్చే కుట్రలకు పాల్పడుతుందని విమర్శించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ తీసుకొని వచ్చి కార్మికుల హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. దేశంలో నిత్యవసర ధరలు కూరగాయల ధరల విపరీతంగా పెరిగాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకాలు, బీసీ బంధు లాంటి పథకాలు ఆకర్షణీయంగా కాకుండా అమలు జరిగేందుకు కృషి చేయాలని కోరారు. పోడు భూముల పట్టాలు అర్హత ఉన్న అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయడం లేదని వెంటనే రుణ మాఫీ చేయాలని కోరారు రైతుల ధాన్యానికి నేటికీ డబ్బులు చెల్లించలేదని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. జిల్లాస్థాయి క్లాసుల ప్రారంభ సూచికంగా ఆ పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్‌గా తుమ్మల వీరారెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, కందాల ప్రమీల, పట్టణ కార్యదర్శి ఎండి. సలీం, తదితరులు పాల్గొన్నారు.



...వాణిజ్య పరిశ్రమలు అనుమతి పొందాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భూగర్భ జలాలు వినియోగించుకునే వాణిజ్య, పరిశ్రమలు, యూనిట్ల యాజమాన్యం తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాతనే భూగర్భ జలాలను వినియోగించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో జరిగిన భూగర్భ జలాల వినియోగం, రుసుం, అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూగర్భ జలాలు వినియోగించుకునే వాణిజ్య, పరిశ్రమలు, ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్ యూనిట్లు, బల్క్ వాటర్ ట్యాంకర్స్ యజమానులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందిన తర్వాతనే భూగర్భ జలాలు తోడుకోవాలన్నారు. అందుకు అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో గల కార్పొరేట్ విద్యా సంస్థలు, దవాఖానాలు, హోటళ్లు, ఫంక్షన్ హాల్స్, సినిమా హాల్స్ మొదలైన అన్ని వ్యాపార సంస్థలు కూడా తమ బోరుబావులకు ఎన్ఓసీ పొంది రెగ్యులరైజ్ చేసుకోవాలని, అందుకోసం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు శ్రీనివాసరెడ్డి, జిల్లా భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జ్యోతికుమార్, జిల్లా మైన్స్ అధికారి వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ఫారెస్టు అధికారి పద్మజ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి సంజయకృష్ణ, జిల్లా పరిశ్రమల ఎడి భారతి, రోడ్లు భవనాల శాఖ ఎఇఇ లతీఫ్, ఎస్టీఓ వెంకటేశం పాల్గొన్నారు.

భూ సర్వే ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

భూ సర్వే ఫిర్యాదులను క్షేతస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి సర్వేయర్లను ఆదేశించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో మండల సర్వేయర్స్ నెలవారి సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎఫ్‌లైన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సర్వే చేసి సరిహద్దు, వివాదాలను , ప్రజవాణిలో వచ్చిన భూ సర్వే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిచాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నిధుల నుండి కొత్తగా మంజూరు చేసిన శాటిలైట్ ద్వారా భూమి హద్దులు కొలిచే యంత్రాన్ని (డీపీఎస్) ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డు ఎడి మధుసూదన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

తెలంగాణ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య తొలి అమరుడని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ ఎస్.వెంకట్రావుతో కలిసి మంత్రి ఘనంగా నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన మరణంతో ప్రజా చైతన్యానికి నాంది పలికిన మహనీయుడు కొమురయ్య అని పేర్కొన్నారు. గతప్రభుత్వాలు ఏనాడూ తెలంగాణ త్యాగధనులను లేకుండా చూడాలని, 60 ఏండ్లు మన వాళ్ళను మరుగున పడవేశారన్నారు. అలాగే రైతు సాయుధ పోరాట యోధులను స్మరించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకున్న తర్వాత మహనీయులందర్ని గౌరవించు కుంటున్నామని, దీనిలో భాగంగానే దొడ్డి కొమురయ్య వర్ధంతిని అధికారికంగా జరుపుకుంటున్నామని తెలిపారు. కొమురయ్య మరణానికి ఒక ప్రత్యేక ఉందని మొదటగా గ్రంథాలయాల ఏర్పాటు ఉద్యమం మొదలుపెట్టి ప్రజలలో చైతన్యపరిచి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎదిరించే విధంగా ప్రజలను చైతన్యపరిచారన్నారు దొరలు భూస్వాముల దౌర్జన్యానికి ఎదురు నిలిచి తన ప్రాణాలర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత కేశవ్, జెడ్పీటీసీ జీడిభిక్షం, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టకిశోర్, ఇన్‌చార్జి డీఆర్ఓ రాజేంద్రకుమార్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, డీఎఫ్ఓ సతీష్‌కుమార్, సీపీఓ వెంకటేశ్వర్లు, బీసీ సంఘం నాయకులు వసంత సత్యనారాయణ పిల్లే, జీవన్ కేశవ్, రాపర్తి శ్రీను, వెంకట్, బీసీ హాస్టల్ వార్డెన్ పి.అనంతరావు, అధికారులు, బీసీ సంఘం నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ విధానం రద్దు కోసం ఐక్య పోరాటం

- 23న కన్వెన్షన్‌ను విజయవంతం చేయాలి
- ఎల్ఐసీ యూనియన్ టీఎస్, ఏపీ, కర్ణాటక, జోనల్ జాయింట్ సెక్రెటరీ తిరుపతయ్య, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర జనరల్ కార్యదర్శి చావా రవి



నవతెలంగాణ- నల్గొండకలెక్టరేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక వినతులను తోసివేసి బలవంతంగా అమలుపరుస్తున్న నూతన పెన్షన్ విధానంపై విశాల వేదికగా పోరాడాలని.. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలన్నీ నిర్ణయించాయి. రైల్వే మజ్దూర్ యూనియన్, కాన్ఫిడరేషన్ ఆఫ్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాలు ప్రధాన భూమిక పోషిస్తున్న ఈ విశాల వేదికలో అనేక రంగాలు భాగస్వామ్యం అయ్యాయి. జూలై 23న జరిగే రాష్ట్రస్థాయి కన్వెన్షన్‌కు ముందస్తుగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవనంలో మంగళవారం ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్ఐసీ యూనియన్ తెలంగాణ, ఏపీ, కర్ణాటక జోనల్ జాయింట్ కార్యదర్శి తిరుపతయ్య, టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర జనరల్ కార్యదర్శి చావ రవిలు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అస్తవ్యస్తంగా నూతన పెన్షన్ విధానాన్ని అమలుపరుస్తూ దానిపై వస్తున్న ఆరోపణల పై, వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను కంటి తుడుపు చర్యగా భావిస్తూ కమిటీ వేస్తున్నట్లు కేంద్రం ప్రకటించడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. పిఎఫ్ఆర్‌డి ఏ ప్రకారం జమైన మొత్తం తిరిగి ఇవ్వబోమని చెప్పడం కేంద్రం బెదిరింపు ధోరణికి తార్కానమని ఆరోపించారు. నూతన పెన్షన్ విధానంలో ఉండి మరణిస్తున్న వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన చెందారు. దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న వారి భవిష్యత్తు ఈ నూతన పెన్షన్ విధానం వల్ల ప్రశ్నార్థకంగా మారిందన్నారు. విశాల వేదిక ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడం తప్ప మరో మార్గం లేదని స్పష్టం చేశారు. ఈనెల 23న హైదరాబాదులో జరిగే కన్వెన్షన్ కు టీఎస్‌యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్, టీఎస్‌పీటీఏ, టీఆర్‌టీ ఎఫ్, ఎస్‌టీఎఫ్‌టీ ఎస్, ఇంకా ఇతర యూనియన్లతోపాటు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ ఉద్యోగ సంఘాల నాయకులు కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. కావున తెలంగాణ రాష్ట్ర స్థాయి కన్వెన్షన్ లో అన్ని యూనియన్ల నుండి వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏం. సోమయ్య, ఎల్ఐసి, ఐసీఈయూ డీఎస్ రఘు, ఎంఎం. శ్రీనివాస్,ఐసీఈయూ జాయింట్ కార్యదర్శి శ్రీనివాస్,రైల్వే మజుదూర్ నాయకు వెంకటేష్ , డీఆర్‌డీఎఫ్ జిల్లా అధ్యక్షులు నిమ్మన గూటి జనార్దన్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, టీఎస్‌పీటీఏ గఫార్,టీపీటీఫ్ నాయకులు రత్నయ్య, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు రామకృష్ణ, ఎంఎస్‌టీఎఫ్ నాయకులు విజయేందర పాల్గొన్నారు.

ఒక్కరు సస్పెన్షన్ .. ఇద్దరికి షోకాజ్ నోటీసులు

- మర్రి గూడ పీఏసీఎస్ ఇన్‌చార్జి సస్పెన్షన్
- పీఏసీఎస్‌చైర్మెన్ కార్యదర్శికి షోకాజ్ నోటీసు జారీ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

యాసంగి 2022 -23 సీజన్ లోధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తరుగు ఎక్కువ తీసిన ఆరోపణల పై మర్రి గూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పి. ఏ.సి.ఎస్) వరి ధాన్యం కొను గోలు కేంద్రం ఇంఛార్జి శివ సాయి కుమార్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార అధికారి వై.రాజేందర్ రెడ్డి సస్పెన్షన్ ఉత్తర్వులు మంగళ వారం జారీ చేశారు. పీఏసీఎస్ చైర్మెన్ ,కార్యదర్శికి సంజాయిషీ కోరుతూ నోటీసు లు జారీ చేశారు. యాసంగి 2022-23 సంవత్సరమునకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మర్రిగూడ ద్వారా నిర్వహించిన రెండు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తరుగు ఎక్కువ తీసినారని రైతులు ఆందోళన చేపట్టారు. దీంతో తక్షణ చర్యలలో బాగంగా పీఏసీఎస్ మర్రి గూడ ధాన్యం కొను గోలు కేంద్రం ఇన్‌చార్జి శివ సాయికుమార్ సస్పెన్షన్ , పీఏసీఎస్ మర్రిగూడ, చైర్మెన్, సెక్రెటరీ లకు సంజాయిషీ కోరుతూ నోటీసు జారీ చేసినట్లు ఈ ఉత్తర్వు ల్లో పేర్కొన్నారు.

కరుణించని ... వరుణుడు



- ఆందోళనలో రైతాంగం
- జూన్ నెల పూర్తయిన కానరాని వర్షాల జాడ
- సీజన్ దాటి పోతుందని రైతులు ఆందోళన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

జూన్ నెల పూర్తై జూలై నెల మొదటి వారం గడుస్తున్నప్పటికీ వరుణదేవుడు కరుణించి వర్షాలు కురిపించకపోవడంతో ఆయకట్టులోని రైతాంగం ఆందోళన చెందుతున్నారు.గతేడాది జూలై నెలలో ఆయకట్టు ప్రాంతంలో వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి .ఈ సంవత్సరం జూలై నెల వచ్చినప్పటికీ వర్షపు చినుకుజాడ తెలియకపోవడంతో వర్షాకాలం సాగు సీజన్ ఆలస్యమవుతుందని రైతులు దిగాలుగా ఉన్నారు.జూన్ మాసంలో కొద్దిపాటి వర్షాలకు కొంతమంది రైతులకు దుక్కులు దున్నుకొని వ్యవసాయ పనులకు సిద్ధం చేసుకున్నారు. వర్షాల జాడ కనిపించకపోవడంతో ఆ పనులను మధ్యలోనే ఆపేసి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.ప్రస్తుతం వ్యవసాయపనులు నాట్లు జూలై ఆగస్టు నెలలో పూర్తి చేసుకున్నట్టయితే డిసెంబర్ వరకు వరి కోతలు వస్తాయి. నాట్లు వేయటం ఆలస్యం చేసినట్టయితే పంటలు దిగుబడి తగ్గడమే కాకుండా చీడపీడల ఆశించి పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని రైతులు తెలుపుతున్నారు.బోర్లు, బావుల కింద రైతులు నార్లు పోసిన సాగునీరు విడుదల కాకపోయినట్టయితే నాట్లు వేసే పరిస్థితి కనిపించడం లేదు.అయకట్టు ప్రాంతంలో 80 శాతం మంది రైతులు సాగర్ నీటి విడుదలపై ఆధారపడే నేటికీ వ్యవసాయం చేస్తున్నారు.మొత్తం సాగర్ ఎడమకాల పరిధిలో పది లక్షల ఎకరాలు కుడికాలు పరిధిలో 11 లక్షల ఎకరాలు సాగు కావాల్సి ఉంది.నీరు రాకపోయినట్లయితే పంటల దిగుబడి తగ్గనుంది.వరుణ దేవుడి కటాక్షం కోసం రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు రోజులు గడుస్తున్న గడుస్తున్నాయి.వర్షాలు రావడం లేదు. సాగర్‌డ్యాం అధికారులకు ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వల్ల సాగర్‌లో సమృద్ధిగా నీరు ఉన్న సమయంలో నీటి పొదుపును పాటించకపోవడంతో నేడు రైతుల పాలిట శాపంగా మారింది.సాగర్‌లో నీరున్నప్పుడు అవసరానికి మించి నీటిని వృథా చేయడం మూలంగా నేడు ఖరీఫ్ వ్యవసాయ పనులపై ప్రభావం పడుతుంది.ప్రస్తుతం నారుమళ్లకు కూడా నీటిని వదిలే పరిస్థితిలో లేదు .నియోజకవర్గపరిధిలోని మేళ్లచెర్వు, పాలకవీడు,మఠంపల్లి, చింతలపాలెం మండలాల్లో కొంతమంది రైతులు మెట్ట పంటలు సాగు చేస్తారు.కానీ సకాలంలో వర్షాలు కురవకపోవడంతో వారు కూడా పంట సాగు చేయడం ఆలస్యం అవుతుందని ఆందోళన చెందుతున్నారు.

ఆందోల్ మైసమ్మ బోనాల ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల ఉత్సవం వాల్‌పోస్టర్లను మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.మోహన్‌బాబు, సర్పంచ్ వెల్వర్తి యాదగిరి, ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాస్, అభివృద్ధి కమిటీ సభ్యులు సిద్దిపేట శేఖర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, గిరిబాబు, సుంకరి రమేశ్, జంగారెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



పనులను పర్యవేక్షించి నివేదికలు ఇవ్వాలి

- గ్రామపంచాయతీ భవన నిర్మాణ వివరాల నివేదిక అందజేయాలి
- అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా



నవ తెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను మండల స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదికలు జిల్లా స్థాయి అధికారులకు పంపించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి ఎంపీడీవోలు, ఎంపీఓ లు, ఏపీవోలు, ఎపిడిలు, ఎస్‌బిఎం కోఆర్డినేటర్లతో తెలంగాణకు హరితహారం, సంపద వనాలు, గ్రామపంచాయతీకి పక్కా భవనాలు, వైకుంఠధామాలు, స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ, నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు, బీసీ సంక్షేమ శాఖచే వివిధ వృత్తుల వారికి ఆర్థిక సహాయం అనే అంశాలపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో అమలవుతున్న ఉపాధి హామీ కింద ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కూలీల హాజరు సంఖ్య పెరగాలని తెలిపారు. ఎంపీడీవోల దగ్గర గ్రామపంచాయతీల వారిగా మొక్కల వివరాలు లక్ష్యాలు, శాఖ పరంగా తెలిసి ఉండాలనిసూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో ఇంకుడు గుంతలు ఏర్పాటు గురించి సంబంధిత ఎంపీఓలు చర్యలు తీసుకోవాలన్నారు. హరితహారం లో ప్రతిరోజు జరిగే కార్యక్రమాల వివరాలను జిల్లా అధికారులకు విధిగా పంపించాలన్నారు. ఎక్కడైనా మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత ఇంజనీర్లను కోరారు. పనుల పురోభివృద్ధికి సంబంధించిన ఫోటోలను వెంటనే తనకు పంపించాలని ఆమె కోరారు. వైకుంఠధామాలకు నీటి సరఫరా జరిగేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, డీఆర్‌డీఓ కాళిందిని, పంచాయతీ రాజ్ ఈ ఈ తిరుపతయ్య, మిషన్ భగీరథ ఈ ఈ ఇంజనీర్ ఎండి.ముజిబుద్దిన్, తదితరులు పాల్గొన్నారు

ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి

నవతెలంగాణ-మోత్కూరు



రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో మోత్కూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబర్చి జిల్లాస్థాయి ద్వితీయ బహుమతి సాధించారు. ఆర్థిక అక్షరాస్యత అన్న అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో ఆర్బీఐ క్విజ్ పోటీలు నిర్వహించగా ఉన్నత పాఠశాల విద్యార్థులు బుంగపట్ల అర్జున్, ఎడవెల్లి ధనుంజయ్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా బహుమతి ప్రదానోత్సవంలో ఆర్బీఐ ఎల్డీవో ప్రశాంత్ తేజస్వి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కె.రామకృష్ణ చేతుల మీదుగా రూ.4 వేల బహుమతితో పాటు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను గవర్నమెంట్ ఎగ్జామ్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంఈవో వి.శ్రీధర్, హెచ్ఎంఇండ్ల రాంప్రసాద్, గైడ్ టీచర్ బందారపు దుర్గాప్రసాద్ పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

అపన్న హస్తం కోసం కుటుంబం ఎదురుచూపు

- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణానికి చెందిన 10 ఏళ్ల బాలుడు , సయ్యద్ రేహాన్‌కు ఛాతిలో నీరు చేరిన కారణంగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని అపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నాడని నవతెలంగాణ దినపత్రికలో గత నెలలో వార్తను ప్రచురించగా వైద్య ఆరోగ్యశాఖ ఆరోగ్య మిత్ర వారు స్పందించారు. ప్రభుత్వ ఖర్చులతోనే వైద్యం అందించినట్లు పట్టణానికి చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య మిత్ర గుండు శ్రీనివాస్ తెలిపారు .నవ తెలంగాణ దినపత్రిక లో వచ్చిన వార్త కి, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం బాలుడి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ


కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పెద్దవూర:కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కర్నాటక మహాజన్ సంపర్క్ ఇన్‌చార్జి ఇస్తాం కపిల్ దేవి,బీజేపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి కోరారు.మంగళవారం మండలకేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాలో అధ్యక్షులు ఏరుకొండ నర్సింహ అధ్యక్షతన మహాజన సంపర్క్ అభియాన్ లో భాగంగా మోడీ పథకాలపై నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు రమావత్ శంకర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చెన్నంగంగ, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ పద్మ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు నులక వెంకటరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సల్వాది గోవింద్, యువ మోర్చా ఉపాధ్యక్షుడు చిట్టి మల్ల శివ, ఎస్టి మోర్చా ఉపాధ్యక్షుడు జగన్ తదితరులు వున్నారు.

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

విదేశాలలో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎస్. పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దోవ ఖాతర్ ఆలీవ్ ఇంటర్నేషనల్ స్కూల్లో మదర్ టీచర్ గా, సోషల్, ఆర్ట్స్, ఎకనామిక్స్, డాన్స్, టీచర్లుగా పనిచేయడానికి బీఈడీ (రెగ్యులర్) తో పాటు సిబిఎస్ఈ పాఠశాలలో రెండు నుంచి మూడు సంవత్సరాల అనుభవం ఉండాలని తెలిపారు. జీతము 79 వేల నుండి 1,20,000 వరకు ఉంటుందని వసతి, రవాణా, వైద్యం, భీమ, సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. అర్హత ఆసక్తి గల వారు బయోడేటాను tomcom. itcoordi-nator@gmail.com కు పంపాలని మరిన్ని వివరాలకు 8328602231 సంప్రదించాలని తెలిపారు.



అంబభవాని లిఫ్టుతో నేరడుగొమ్ము మండలం సస్యశ్యామలం

నవతెలంగాణ-చందంపేట

అంబభవాని లిఫ్టుతో నేరడుగొమ్ము మండలం సస్యశ్యామలమైందని ఎమ్మెల్యే రమావత్‌రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం 'మనఊరు మన ప్రభుత్వం-మన పథకాలు' కార్యక్రమంలోభాగంగా నేరడుగొమ్ము మండలం పడమటితండాలో రూ.20లక్షల సీసీ రోడ్డు పనులు,రూ.20లక్షలతో నిర్మిస్తున్న గ్రామ పంచాయితీ భవనం నిర్మాణం పనులకు,రూ.2.73కోట్లతో బీటీపనులకు,చర్లతండాలో రూ.20లక్షల సీసీరోడ్డు పనులకు,రూ.84లక్షల బీటీరోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.184.56కోట్లతో అంబ భవాని లిఫ్టు పనులు జరుగుతున్నాయని తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్,జడ్పీటీసీ కేతవత్ బాలు,సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరపతయ్య,పీఏసీఎస్ చైర్మెన్ ముక్కాముల బాలయ్య,సర్పంచులు కేతావత్ గణేష్,మునవత్ కౌసల్య,స్థానిక ఎంపీటీసీ లావుడ్య రమేష్,వైస్ఎంపీపీ అరేకంటి ముత్యాలమ్మరాములు,మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్,బైరెడ్డి కొండల్‌రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు,పల్స వెంకటయ్య,బోడ్డుపల్లి కృష్ణ,బాణావత్ భారత్‌కుమార్,కుంభం నరేష్‌గౌడ్,బషీర్,దూడ బావోజి,చెన్ననాయక్,వెంకటయ్య, సాయన్న, హన్మ,ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయ్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి సేవలు అభినందనీయమని ఎంపీడీఓ బాలరాజ్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ పదవి చేపట్టి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీడీవో ఆధ్వర్యంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది అంతా కలిసి ఎంపీపీ దంపతులను వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సేవలందించారని విద్యా, వైద్యం కోసం తన సొంత నిధులను కోట్ల రూపాయలను ఖర్చు చేసి మండల అభివృద్ధికి కృషి చేసినటువంటి ఎంపీపీ సేవలను ఎప్పటికీ మర్చిపోలేనివని వారి చేపట్టినటువంటి పలు అభివృద్ధి పనులు ఎంతో ఆదర్శమని కొనియాడరు.ఈ కార్యక్రమంలో ఏపీఓ రామచంద్రనాయక్, టీఏ లింగయ్య, వినోద్, పంది శ్రీను, పంచాయతీ కార్యదర్శులు వీరబాబు, నగేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రిటైర్డ్ ఉద్యోగులు పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రిటైర్డ్ ఉద్యోగులు పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మిర్యాలగూడ డివిజన్ రిటైర్డ్ ఉద్యోగులు పెన్షనర్ల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం ఎస్టీఓ, ఆర్డీవో కార్యాలయంల ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జగదీష్ చంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షనర్ల కి ప్రతి నెల ఒకటో తారీకునే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశార పెండింగులో ఉన్న 3 డిఏ లు, పి ఆర్సీ బకాయిలు విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా పెన్షనర్ల కు అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అధ్యక్షుడు కృష్ణమూర్తి, గర్దాసు సత్యనారాయణ, ఖాజా హామీదొద్దీన్, లక్ష్మీనారాయణ, ఎల్. మాధవరెడ్డి, వి. రమేష్, రామచంద్ర యుటిఎఫ్ నాయకులు శ్రీనివాస్ చారి, నాగమణి, అమీదుద్దీన్, కృష్ణారావు, జానకి రాములు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

లాలునాయక్ సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-చందంపేట



లాలు నాయక్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం చందంపేట మండలం బిల్డింగ్‌తండా వద్ద రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రమావత్ లాలునాయక్ 3వ వర్ధంతిని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మనాయక్,మాజీ జెడ్పీటీసీ రమావత్ పవిత్ర,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొందేటి మల్లారెడ్డి,లోకసాని తిరపతయ్య,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్‌యాదవ్,రమావత్ మోహన్ కృష్ణ,వంకూనవత్ బిక్కు,బొల్లు రామకృష్ణ, కేతావత్ శంకర్‌నాయక్,కేతావత్ రవీందర్,వాడిత్య బాలు,బషీర్,దూడ బావోజి,బొడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్,రమావత్ తులిసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

రైల్వేగేట్ నిర్వహణలో అత్యాధునిక పద్ధతులు పాటించాలని వినతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామానికి వచ్చే దారిలో ఉన్న. రైల్వే గేట్ నెం: 30 గోపలాయపల్లి దగ్గర రైల్వే రాకపోకల కోసం ప్రమాదాలు జరగకుండా అత్యాధునిక పద్ధతులు కలిగిన రైల్వే గేట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం గ్రామస్తులతో కలిసి మంగళవారం చిట్యాల లో రైల్వే స్టేషన్ లో సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రమేష్ బాబు కు వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రస్తుతం రైళ్ల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని గ్రామానికి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ప్రతిసారి 30 నిమిషాల పాటు రైల్వే గేటు వేసి ఉంచుతున్నారని దీంతో విద్యార్థులు ఉద్యోగులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు వివరించారు. రైల్వే గేట్ నిర్వహణలో అత్యాధునిక పద్ధతులు పాటించి రైళ్ల రాకపోకల దృష్టిలో ఉంచుకొని రైలు వచ్చే ఐదు నిమిషాల ముందు గేటు వేసే విధంగా అత్యాధునిక పద్ధతులు పాటించాలని కోరారు. ప్రతిసారి రైల్వే గేటు 30 నిమిషాల పాటు వేసి ఉంచడం వలన గోపలాయపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల ఐదు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలోఅల్లే. పరమేష్ మచ్చ. నరేష్ , జాల లింగయ్య అల్లే. కోటేశ్వర్, గోసుల శంకర్ అల్లె సారయ్య, గాలిగోపాల్ పాల్గొన్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

దేవరకొండ : దేవరకొండలో పల్లా పర్వతరెడ్డి భవన్‌లో మంగళ వారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు కొమరయ్య 77వ వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ,రైతు సంఘం జిల్లా నాయకులు ఎండీ మైనిద్దీన్, సిపిఐ నాయకులు పల్లా రంగారెడ్డి, కాటంగోవర్ధన్, మల్లాచారి, పల్లె ప్రభాకర్,నకిరేకంటి నరేష్,నల్ల సైదులు, బక్కయ్య, బక్కమ్మ,పల్లె జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలకేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి ఆ పార్టీ మండల కోకన్వీనర్ కొర్రా శివనాయక్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల బాధ్యులు రాంబాబు, మాజీ ఎంపీటీసీ సర్వయ్య, రామాంజనేయులు, అల్లాని కోటయ్య ,కాశయ్య ,సాయి, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.



నల్గొండ కలెక్టరేట్:తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్నటువంటి దోపిడీ, పీడన, భూస్వామ్య పెత్తందారి విధానంపై దిక్కార స్వరమై నినదించిన తెలంగాణ ఉద్యమ దారి దీపం దొడ్డి కొమరయ్య అని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున,తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు అన్నారు. దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ విద్యావంతుల వేదిక, కేవీపీఎస్, బీసీ విద్యార్థి సంగం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలడగు నాగార్జున,పందుల సైదులు మాట్లాడుతూ కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ ప్రజానీకం 4000 మంది సంఘం కార్యకర్తలను కోల్పోయి నిజాం నిరంకుశ పాలనకు అంతం పలికింది అన్నారు.10 లక్షల ఎకరాలు పేద ప్రజలకు పంచారన్నారు. 3,500 గ్రామాలు నిజాం నుండి విముక్తి పొందాయన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళి,యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కారింగు నరేష్ గౌడ్,కొంపెల్లి రామన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డిలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి శాఖ అధికారి నజీమ్ అలీ అప్సర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బుకొని రమేష్ గౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ మేకల వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూభూమి భుక్తి వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి తెలియజేసిన యోధుడు



దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వండిపాక వెంకటేశ్వర్లు, మర్రి వెంకటయ్య, ఒంటెపాక కృష్ణ, ఆదిమల్ల సుధీర్, పుట్ట సత్తయ్య, బహు రోజు ఇందిరా, చెన్న బోయిన నాగమణి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కుమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నామిరెడ్డి కృష్ణారెడ్డి. అబ్దుల్ మజీద్, నర్సింగ్ మహేష్ , వంటెపాక సతీష్ , నల్గొండ మహేష్ , ప్రభు కుమార్ , చెరుపల్లి సైదులు , నర్సింగ్ మహేష్ గౌడ్ , యం.డి జావిద్ , వెంకటేష్ పాల్గొన్నారు.



చిట్యాల టౌన్ : భూమికోసం, భుక్తి కోసం, విముక్తికోసం జరిపిన వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య మరణం వృదా కాకుండా ఆ పోరాటానికి ఊపిరి పోసిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. కొమరయ్య బలిదానం తెలంగాణ ఉద్యమంలో నిప్పుల కొలిమి రాజేసి కమ్యూనిస్టు నాయకుల ఉద్యమాలకు, పోరాటాలకు ఊతమిచ్చిందనానరు. ప్రభుత్వం భూములు ప్రజలకు పంచటమే కొమురయ్య కు నిజమైన నివాళి అని ఉద్ఘాటించారు.అంతకుముందు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, కత్తుల లింగస్వామి,రుద్రారపు పెద్దులు, శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ,అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య,జిట్ట స్వామి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : గట్టుప్పల మండల కేంద్రం లోనీ గ్రామీణ బ్యాంక్ ముందు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను కురుమ యువత ఆధ్వర్యంలో లో నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టుప్పల్ మండల సాధన సమితి కన్వీనర్ ఇడం కైలాసం పాల్గొని నివాళులు అర్పించిన అనంతరం అమరజీవి కొమరయ్య జీవితం అదర్శనీయం అని చిరుప్రాయం లోనే రైతాంగం కోసం ప్రాణాలకు తెగించి అమురుడైన గొప్ప మహనీయుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో గట్టుప్పల మండల కో కన్వీనర్ బిమగాని మల్లేశం, పెదగాని రాఘవేంద్ర, వెల్మకనే కాంగ్రెస్ నాయకుడు రమేష్, అబ్బయ్య, యాదయ్య, కురుమ సంఘం నాయకులు కుండే సత్యనారాయణ, శ్రీశైలం,రాజు, బోర్పు వెంకటేష్, మిరియాల నరసింహ కుండె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



నల్గొండ కలెక్టరేట్ :భూమికోసం, భుక్తి కోసం సాగిన తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను సాధిద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మంగళవారం స్థానిక ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం తొత్తులైన విష్ణురు రామచంద్రారెడ్డి దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య అమరత్వం తెలంగాణ విముక్తికి నాంది పలికిందన్నారు.దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఆర్థిక అసమానతలు వ్యతిరేకంగా దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఎల్. శ్రావణ్ కుమార్,కార్యవర్గ సభ్యులు బొలుగూరి నరసింహ,పట్టణ కార్యదర్శి గదేపాక .రమేష్,జిల్లా యాదయ్య,లెనిన్ ఎం. ముత్యాలు, జిల్లా. లక్ష్మణ్, ఎస్ కె. మదర్,యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కార్యాలయం ముందు రైతుల ధర్నా



- ధాన్యం చెల్లింపులలో రూ.5 వేల నుంచి రూ.20వేల వరకు కోత
- పలుకుబడి ఉన్నవారికి పూర్తిగా చెల్లింపు
- తహసీల్దార్‌కు, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-నాంపల్లి

రైతు ధాన్యాన్ని అమ్ముకునే విషయంలో దళారులను ఆశ్రయించి మోసపోవద్దనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం పంటకు మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి వేసంగి వరిధాన్యాన్ని కొనుగోలు చేశారు.అయితే ప్రభుత్వం చెబుతున్న దానికి అమలు చేస్తున్న విధానానికి పూర్తిగా పొంతన లేకుండా పోయి రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులు పంట పండించడం ఒక ఎత్తు అయితే అమ్ముకోవడం మరొక ఎత్తు అయింది. దీనికి తోడుగా అధికారుల నిర్లక్ష్యం వల్ల దళారుల కంటే ఎక్కువగా మిల్లర్ల దోపిడీ ఎక్కువ అయ్యి రైతులు ఆర్థికంగా దోపిడీకి గురయ్యారు. నాంపల్లి మండలకేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన రోజు నుండి కొంతకాలం హమాలీల సమస్య, మరి కొంతకాలం గన్నీ, బ్యాగుల సమస్య, అకాల వర్షాలు, లారీల సమస్య అన్ని విధాల రైతులకు కష్టాలే ఎదురయ్యాయి. అన్ని ఇబ్బందులను ఎదుర్కొని పంటను అతికష్టం మీద రోజుల తరబడి రాత్రింబవళ్లు కొనుగోలు కేంద్రంలో ఉండి ధాన్యాన్ని అమ్ముకున్న తర్వాత డబ్బులు చెల్లించే సమయంలో తమకు తెలియకుండానే అధికారులు పెద్దఎత్తున కోత విధించి చెల్లించడంతో ఆందోళన చెందిన మండలంలోని రైతులు మంగళవారం నాంపల్లి పీఏసీఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్యాలయంలో అధికారులు ఎవరూ లేకపోవడంతో రైతులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మండలంలో సుమారు 860 మంది రైతుల నుండి 37,500 క్వింటాళ్లకు పైగా ధాన్యం సేకరించామని పీఏసీఎస్ అధికారులు తెలియజేశారు. ప్రతి రైతు నుండి చిన్నా పెద్ద అనే తేడా లేకుండా ఐదు వేల రూపాయల నుండి 20 వేల వరకు కోత విధించి చెల్లించారని రైతులు తెలియజేశారు.అదేవిధంగా కొంతమంది పలుకుబడి కలిగిన నాయకులకు మాత్రం ఒక్క రూపాయి కూడా కోత విధించకుండా చెల్లించారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం తూకం వేసే సమయంలో ప్రతి 40 కిలోల బస్తాపై తరుగు పేరుతో ఒక కిలో అదనంగా తూకం వేసుకొని అంటే క్వింటాలకు రెండున్నర కిలోల ధాన్యం అదనంగా తీసుకొని మరల ఎలాంటి సంబంధం లేని భారీ కోతలు విధించి చెల్లింపులు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు తూకం వేసిన మొత్తం ధాన్యం ఎంత, వచ్చే డబ్బులు ఎంత అని రాసి రసీదులు ఇవ్వకుండా కాలి కాగితాలపై బస్తాల సంఖ్య వేసి ఇచ్చారని, రైతులను మోసం చేయడానికి ముందుగానే ప్రణాళికల ప్రకారం ఇలా రాసి ఇవ్వడం జరిగిందని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తక్కువ వచ్చిన రూపాయలకు సంబంధించి సమాధానం చెప్పడానికి ఎవరు అందుబాటులో లేకపోవడంతో పిఏసిఎస్ అధికారులు, మిల్లర్లతో కుమ్మక్కై చెల్లింపులలో కోత విధించడం జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ధాన్యం చెల్లింపులలో తగ్గించిన రూపాయలను వెంటనే చెల్లించి సంబంధిత అధికారులపై, మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతులను మోసం చేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కామిశెట్టి యాదయ్య, నాగరాజు, నరసింహ, పర్వత్ రెడ్డి, కృష్ణయ్య, హన్మ లక్ష్మణ్, ఇందిరమ్మ, జానీ, లలిత, సర్దార్, పార్వతి, యాదగిరి, అంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని బంగారుగడ్డ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంజమూరి కాటయ్య ఆధ్వర్యంలో పాఠశాలలో గత విద్యా సంవత్సరం పదవి తరగతి చదివిన విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీ నందు ముగ్గురు విద్యార్థులు పి.శివ,షేక్ బుష్రాలి,షేక్ సఫాలను మంగళవారం అభినందించారు.ఈ సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ ...అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదన్నారు.ట్రిపుల్ ఐటి సీట్లు సాధించిన ముగ్గురు విద్యార్థులకు ఒక్కరికీ 2000 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతి అందించారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ విద్యార్థులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.పాఠశాల ఉపాధ్యాయుల సమిష్టి కృషి వల్ల బంగారు గడ్డ ఉన్నత పాఠశాల నుండి పట్టణంలోనే కాకుండా మిర్యాలగూడ డివిజన్ స్థాయిలోనే అత్యధికంగా ముగ్గురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడమే నిదర్శనం అన్నారు.పాఠశాలల విభాగంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు... ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందాన్ని ఫౌండేషన్ సభ్యులు అభినందిస్తూ వచ్చే సంవత్సరం కూడా ఇంకా ఎక్కువ సంఖ్యలో సీట్లు సాధించాలని ఆకాంక్షించారు...మండల విద్యాశాఖాధికారి ఎం.బాలాజీ నాయక్ చరవాణి ద్వారా ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాలు కాటయ్య ఇంజమూరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని అందరూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమర్థవంతమైన ఉపాధ్యాయుల సేవలను ఉపయోగించుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు వీరనారాయణ ..రాంసింగ్ ,వీరరాఘవులు, వెంకటయ్య,ఇందుమణి, ఉపాధ్యాయులు,జనయేత్రి సభ్యులు.పోగుల సందీప్,,యాదగిరి, అహ్మద్ సార్,శ్రీనివాస్‌రెడ్డి,హుస్సేన్,సాయి, షాహిర్,అరవింద్,రషీద్ తదితరులు పాల్గొన్నారు.....



కవితకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన చిర్రబోయినా కవిత భర్త ఉపేందర్ ఆనారోగ్యంతో ఇటీవల చనిపోయారు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడం తో ఇట్టి విషయాన్ని ఆ గ్రామ ఎంపీటీసీ కొంపెల్లి సైదులు మంగళవారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపయినర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి హైదరాబాదులో వారి గృహంలో 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మరొకసారి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లె పహాడ్ మాజీ సర్పంచ్. సత్తెమ్మ పాల్గొన్నారు.



రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే కంచర్ల

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం గడియారం చౌరస్తా నుండి పెద్ద బండ వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ రమణ చారి, సంబంధిత కాంట్రాక్టుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన ఉన్నందున పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, నల్గొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి రఘుపతి, కౌన్సిలర్లు గోగుల శ్రీనివాస్ యాదవ్, పబ్బు సందీప్, బోయినపల్లి శ్రీనివాస్, మహమ్మద్ సమీయొద్దీన్,ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, వట్టిపల్లి శ్రీనివాస్,ఆలకుంట్ల మోహన్ బాబు, పట్టణ కార్యదర్శి సందినేని జనార్దన్ రావు, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు నేతాజీ, వంశీ చంద్,చింతల బిక్షపతి, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'లక్ష్యంతో చదివినప్పుడే గుర్తింపు'

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

విద్యార్థులు లక్ష్యంతో చదివితేనే వారికి మంచి గుర్తింపు వస్తుందని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు.కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఎం.శృతి, ఆర్.అనిల్, ఎం నగేష్ విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్ సాధించడంతో మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు స్వీట్లు తినిపించి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా ఉపాధ్యాయులు బోధించే పాఠాలను సరైన సమయంలో అర్థం చేసుకుని లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీపతిరావు, సైదానాయక్, లోక్యనాయక్, లక్ష్మయ్య, అక్కిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, నల్ల నర్సింహ, సరస్వతి, లక్ష్మీ సుధాకర్, చంద్రయ్య, అశోక్‌రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
బుధవారం 05 జులై 2023

ఆపదలో ఆపన్నహస్తం

• రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని భక్తాలపురం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌ఆస్పత్రిలో చికిత్స పొందుతు, ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో విషయాన్ని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి రూ.2.50 లక్షలను సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ ద్వారా మంజూరుచేయించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులు ఆపదలో ఆపన్నహస్తం చూపిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

నవతెలంగాణ-తుంగతుర్తి

జిల్లా కలెక్టర్ పౌర సంబంధాల శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించామని జిల్లా కోఆర్డినేటర్ వేముల నరేష్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని బండరామారం గ్రామంలో హరితహారం, సీజనల్‌వ్యాధులపై పాటల ద్వారా అవగాహన కల్పించి మాట్లాడారు.హరిత హారం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు.ప్రతిఇంటిలో మరుగుదొడ్డి నిర్మాణం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి సభ్యులు గంట భిక్షపతి, మాగిశంకర్, వేముల శ్రవణ్, ఈర్లసాయి, పల్సనిర్మల,సిర్పంగి రాధ, నెమ్మాది స్రవంతి, ఇందిరా ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు ఈదుల పర్రెతండాలో సీసీరోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ మంగళవారం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీను , జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, బిల్ కలెక్టర్ పరుశరామ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని నాణ్యతండాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమపథకాలపై, హరితహారం, సీజనల్‌లివ్యాధులపై ప్రజలకు మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కళాబృందంచే కళా ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాచకొండ కావ్య, కళాకారులు వెన్నెల నాగరాజ్, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్,పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్,గజ్జి మంజుల,కుందమల్ల నాగలక్ష్మీ, పోతరాజు శిరీష, మల్లెపాక ప్రియాంక పాల్గొన్నారు

సమ్మెను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మోతె

ఈ నెల 6 నుండి జరిగే రాష్ట్రవ్యాప్త ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉప అధ్యక్షులు చిట్యాల రవిచంద్ర కార్మికులను కోరారు.మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కమిటీ సభ్యులు జలగం తిరపయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కిన్నెర పోతయ్య మండల కమిటీ సభ్యులు లచ్చురాంనాయక్,మల్లయ్య పాల్గొన్నారు.

బాసర ట్రిపుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థినుల ఎంపిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి అనంతారంలో గల తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలకు చెందిన నిమ్మనగోటి నందిని, కందిమల్ల అక్షిత బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ ప్రవేశాలకు ఎంపిక య్యారుని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ వేములబాలరాజు మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.తిరుమలగిరి మండలం నుండి ఇద్దరు ఎంపికైతే ఇద్దరు ఒకే పాఠశాలకు చెందిన వారు కావడం గర్వకారణ మన్నారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం, తల్లిదండ్రులు అభినందించారు.





మామిడి తోట పరిశీలన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని రైతు కక్కిరేణి నాగయ్యగౌడ్ నాటిన మామిడి తోటను జిల్లా ఉద్యాన అధికారి బి.శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు నాటిన 21 రకాల మామిడిమొక్కలను క్షేత్ర సందర్శన చేసి, వానాకాలంలో వేయాల్సిన ఎరువులు, సస్యరక్షణ చర్యలు, లేత తోటల్లో ఆచరించాల్సిన పద్ధతుల గురించి వివరించారు.ఉద్యాన అధికారులు సలహాతో శాఖ తరపున బిందుసేద్యపు పరికరాలను 30శాతం రాయితీపై అందిస్తామన్నారు. అంతర పంటలుగా పెసర, మినుము వంటి పంటలు సాగు చేయాలని సూచించారు. ఫామాయిల్ సాగు లాభాదాయకమన్నారు.ఫామాయిల్ సాగుభూమిని పరిశీలించి అనుకూలమైనదిగా నిర్ధారించారు.పెన్‌పహాడ్ మండలంలో సాగవుతున్న వివరాలను ఉద్యాన అధికారి కన్న జగన్ తెలిపారు.మండలవ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఫామాయిల్ సాగుచేస్తున్నారని, మండలంలో ఎక్కువగా ఎరుమట్టి నేలలు, దుబ్బ భూములుఉండి జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉండడంతో ఫామాయిల్‌కు పూర్తి అనుకూలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ ఉద్యాన అధికారి కన్న జగన్, రైతు కక్కిరేణి నాగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.





జీఓ 60 ప్రకారం వేతనాలివ్వాలి

నవతెలంగాణ-మఠంపల్లి

గ్రామపంచాయతీ సిబ్బందికి జీఓ60 ప్రకారం వేతనాలివ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు.మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 9ఏండ్లుగా గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12769 గ్రామపంచాయతీలలో 50వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు.వీరిలో పారిశుధ్య కార్మికులు,పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషన్,డ్రైవర్లు,బిల్లు కలెక్టర్ తదితర కేటగిరిలో నర్సరీలు వైకుంఠదామపార్కులు వంటి వాటిల్లో వెట్టి చేయించుకుంటున్నారన్నారు.జీపీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరారు.పీఆర్సీలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి నెలకు రూ.19 వేలివ్వాలని డిమాండ్ చేశారు.ఆలోపు జీవో నెంబర్ 60లో పేర్కొన్న వేతనాలను కేటగిరీల వారీగా పంచాయతీ సిబ్బందికి నెలకు రూ.15600,కారోబార్,బిల్‌కలెక్టర్లకు, ఇతర స్కిల్ సిబ్బందికి రూ.19500 చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఇంటి రవి,ఎం.మైసయ్య, జీపీ సిబ్బంది ఎం.సైదులు, ఎం.మంగ, దావీద్, కె.గుర్వారెడ్డి,ఎం.నర్సింహారెడ్డి, ఎం.దేవదానం, ఆర్.ప్రభాకర్, జి.శ్రీనివాసరావు,బిచ్చాలు, ఏసు, చార్లెస్,వెంకటేశ్వర్లు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో మంగళవారం ప్రభుత్వం అందించే నోట్‌బుక్స్‌ను విద్యార్థులకు మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ అందజేయడం అభినందనీయమన్నారు.మున్సిపల్ వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్ దొంగరి మంగమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత నోట్ బుక్స్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మల్లెల ఉదయశ్రీ,ఉపాధ్యాయులు శ్రీనివాస్, మాతంగి ప్రభాకర్,వసంతరావు, అరుణా రాణి, రాధారాణి, శేషగిరి, సుజాత,అన్వేష్,మున్నిభేగం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఇచ్చిన హామీలు అమలుచేస్తేనే హ్యాట్రిక్ ఛాన్స్

• మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను సక్రమంగా అమలు చేస్తేనే వారు అనుకుంటున్న హ్యాట్రిక్ కొట్టే అవకాశం ఉంటుందని, లేకపోతే ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని నెమ్మికల్ జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తేనే రాబోయే ఎన్నికల్లో మూడోసారి గెలిచే అవకాశం ఉంటుందని తెలిపారు.మునుగోడు ఉపఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న బీఆర్ఎస్ అలాగే తన విధానాలను కొనసాగించాలని మేము నిర్ణయించుకున్న విధంగా పొత్తు కొనసాగుతుందన్నారు.లేకపోతే పునరాలోచన చేయాల్సి వస్తుందన్నారు.మతం,కులం పేరుతో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే బీజేపీని రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పేదలు కూడు ,గూడు కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు.ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా గుడిసెలు వేసుకున్న పేదలపై పోలీసుల నిర్బంధాన్ని ప్రయోగించి గుడిసెలను తొలగించడం అన్యాయమని తెలిపారు. సొంతస్థలం కలిగిన పేదలకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.3 లక్షలు ఏమాత్రం సరిపోవన్నారు.రూ.5 లక్షలు ఇవ్వాలనికోరారు.కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి మధ్యలోనే ఆపివేశారని తెలిపారు.పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయడంలో జాప్యం చేయడం తగదన్నారు.ఏండ్ల తరబడిగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం జరిగి వృథాగా ఉండడంతో కూలిపోయే అవకాశం ఉందన్నారు.అర్హులందరికీ 'డబుల్ ' ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ లక్ష రూపాయల వరకు వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైనందున రైతులు పెట్టుబడుల కోసం వేసిన రైతుబంధు డబ్బులను పాత అప్పుల కింద బ్యాంకులు జమచేసుకోవద్దన్నారు.రాష్ట్ర ప్రజలకు సరిపడా ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు.దరఖాస్తు పెట్టుకున్న పోడు రైతులందరికీ పోడుపట్టాలను పంపిణీ చేయాలన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రభుత్వం అమలు చేయకపోతే పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు దండావెంకటరెడ్డి, మండల నాయకులు దండ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



దొడ్డికొమురయ్య ఆశయాలు సాధిద్దాం

• సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్

దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధిద్దామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.మంగళవారం పట్టణంలోని హమాలీ అడ్డా వద్ద దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి మాట్లాడారు.10 లక్షల ఎకరాల భూమి పంపకం వల్ల ఎందరో పేద,కౌలు రైతులు దొరల దోపిడీ నుండి కొంత విముక్తి పొందారన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక,అప్పులపాలైన స్థితిలో దుర్భరంగా మారిందన్నారు.నిరుద్యోగం,ధరల పెరుగుదలతో మధ్యతరగతి బాధలు వర్ణనాతీతమన్నారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, శ్రీనివాస్, ఏడుకొండలు, వెంకన్న, సత్తిరెడ్డి ,రాంబాబు ,శరభద్రరెడ్డి, ఉపేందర్, సైదులు,వెంకటేశ్, తిరుపయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌టౌన్:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విధానాలపై ప్రజలంతా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపుపాండు అన్నారు.మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 12 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపకానికి దొడ్డి కొమురయ్య ప్రధాన కారణమని తెలిపారు.ఆనాడు పోరాటంలో అమరులైన 4000 మందిని స్మరించుకుంటూ సీపీఐ(ఎం) నివాళులర్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం ,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, పాశం వెంకటనారాయణ, అబ్రహం,చిన్నం వీరమల్లు, చింతకాయల శంబయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో...



నూతనకల్‌లో...

తిరుమలగిరి : మండలకేంద్రంలోని చౌరస్తాలో జీఎంపీఎస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, జంబుద్వీప జన సమితి రాష్ట్ర నాయకులు ఫత్తేపురం యాదగిరి, బీసీసంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు ప్రభు, రైతుసంఘం నాయకులు కడారిలింగయ్య, బీరుమాలయాకయ్య, బందెలఅబ్రహం, దూపతి రాములు,చింతకింది సోమయ్య, సంకేపల్లి సత్యనారాయణ రెడ్డి, నలుగురి రమేశ్, కాసాని సాము, డేటు సాంబయ్య, గాత్రబైన ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజురజినిరాజశేఖర్ పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీను,నాల్గో వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీను, ఆరో వార్డు కౌన్సిలర్ శ్రీలత రాములు, 13వ వార్డు కౌన్సిలర్ సరిత,మున్సిపల్ మేనేజర్ బుచ్చిబాబు,జూనియర్ అసిస్టెంట్ ఖదీర్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని తొండ గ్రామంలో సీపీఐ, సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లాంల యాదగిరి,సీపీఐ(ఎం) మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, సీపీఐ మండలనాయకులు ఎండి.ఎక్బాల్, ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ ఎండి ఫయాజ్, రాయల రాజ్‌కుమార్, జంపాల మల్లయ్య,సీపీఐగ్రామ శాఖ కార్యదర్శి కనుక అశోక్, ఎల్లాంల సైదులు,సీపీఐ(ఎం) నాయకులు పురుగుజ వెంకటయ్య, పోతురాజు వెంకటయ్య, తిపిరాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మోతె: నడిగూడెం మండలకేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కొమురయ్య వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి ఆ పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.హుస్సేన్, అనిఫ్, వెంకటాచారి, నాగేంద్రాచారి, నాగలక్ష్మీ, జానమ్మ, కళావతి, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్ : జిల్లాకేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.కొమురయ్య చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ,జీవన్, వాజీద్, వీరబాబు, సునీల్, శ్రీకాంత్, శైలజ, పద్మ,వెంకటమ్మ, లింగయ్య, బావ్‌సింగ్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

నూతనకల్: మండల కేంద్రంలోని తొట్ల మల్సూర్ స్మారక భవనంలో కొమరయ్య చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొజ్జ శ్రీనివాస్ ,మండడి చంద్రారెడ్డి,నాగయ్య ఇతరులు పాల్గొన్నారు.

మద్దిరాల:మండలకేంద్రంలో జీఎంపీఎస్ మండల అధ్యక్షులు గుండాల లింగయ్యయాదవ్ కొమురయ్యచిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల ఉపాధ్యక్షులు భూతం వీరయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కాడబోయిన మల్లేష్ యాదవ్, యాదవసంఘ నాయకులు ముక్కాల అవిలమల్లు, వల్లపు అవిలయ్య గజ్జి యాకయ్య,వల్లపు సందీప్, కోడి లింగయ్య, వల్లపు కలింగం,కోడి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మొదటి తేదీన పెన్షన్లు చెల్లించాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో పెన్షన్ తీసుకుంటున్న వారికి ప్రతినెలా మొదటితేదీన పెన్షన్లు ఇవ్వాలని తెలంగాణ అల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.సోమయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి బెడిద సోమయ్యలు కోరారు.మంగళవారం సూర్యాపేట డీటీఓ కార్యాలయం ముందు పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెన్షనర్ల పట్ల పక్షపాత ధోరణి అవలంబిస్తుందని, వీరికి ప్రతినెలా మొదటితేదీన పెన్షన్ చెల్లించాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్‌చేశారు.పీఆర్సీ కమిషన్ నియమించాలని, అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పెన్షనర్లకు నగదురహిత చికిత్స నిర్వహించాలన్నారు.ప్రతిజిల్లాకు వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మాదిరిగా గ్రాట్యూటీ రూ.20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కోశాధికారి, ఎస్‌టీఓలకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా కోశాధికారి మన్నెయాదగిరి, మల్లువెంకట్రాంరెడ్డి, ఆర్.కృష్ణయ్య, దాసరి వెంకన్నయాదవ్, వై.అంజయ్య,పి.అంజయ్య, ఎస్.మల్లారెడ్డి, హసన్, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాగయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

నవతెలంగాణ-మోతె



మామిడి నాగయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటని ఆ పార్టీ నడిగూడెం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం నడిగూడెం మండల పరిధిలోని బృందావనపురం గ్రామానికి చెందిన ఆపార్టీ సీనియర్ నాయకులు మామిడి నాగయ్య(88) మృతి చెందారు.ఆయన మృతదేహాన్ని సందర్శించి పలువురు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమయ్య, పార్టీ నాయకులు కోరట్ల శ్రీనివాస్, బి .వెంకటనారాయణ,కాసాని కిశోర్, వీరస్వామి, శాఖ కార్యదర్శులు కాసాని రాంబాబు, కొండూరు యాలాద్రి, బొల్లి వెంకన్న,సాలయ్య, కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన వీరబోయిన భిక్షమమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.మంగళవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు.సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం,పన్నాల సైదిరెడ్డి రూ.5 వేలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాడూరి సైదులుగౌడ 25 కేజీల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో చౌగాని యాదగిరి, నాయకులు రంగారెడ్డి,బాల్‌రెడ్డి, జాన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- చింతలపాలెం

మండలంలోని గ్రామ పంచాయతీ భవన నిర్మాణపనులకు జెడ్పీటీసీ చింతారెడ్డి చంద్రకళ సైదిరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి వెంకటేశ్వర్లు, ఏపీఓ జ్యోతి, కార్యదర్శి శరత్, రేబల్లె కార్యదర్శి గిరిజ, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి కుటుంబం ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-కోదాడరూరల్

క్షణికావేశంలో కుటుంబం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న హృదయ విదారక ఘటన పట్టణంలోని గణేష్‌నగర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన మాచిరెడ్డి రామిరెడ్డి, భార్య జ్యోతిలకు కూతురు ఉంది.వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.మూడు నెలల కింద కోదాడ పట్టణంలో గణేష్ నగర్‌లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు.భర్త రాంరెడ్డి నిత్యం మద్యం తాగుతుండడంతో ఆయన్ను తాగుడు మాన్పించాలనే ఉద్దేశంతో పట్టణానికి వచ్చారు.యధావిధిగా మద్యం తాగి ఇంటికి వస్తుండడంతో భార్యాభర్తల మధ్య ప్రతిరోజూ గొడవ జరుగుతూ ఉండేది. సోమవారం రాత్రి కూడా మద్యం తాగి రావడంతో భార్యాభర్తల ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది.ఈ క్రమంలో క్షణికావేశానికి గురై దంపతులిద్దరూ కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు.కూతురు స్నేహ కూడా పురుగుల మందు తాగింది.కడుపులో మంట అనిపించడంతో బంధువులకు చరవాణి ద్వారా సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ముగ్గురిని పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.కూతురు స్నేహ మరో నెల రోజుల్లో యూఎస్ వెళ్లాల్సి ఉంది.ఆలస్యంగా వెలుగులోకొచ్చిన ఈ ఘటన పట్టణంలో కలకలం సృష్టించింది.

ఫ్యాన్లు ట్యూబులైట్లు అందజేత

నవతెలంగాణ-తుంగతుర్తి

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలకు హైదరాబాద్ కు చెందిన హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఫ్యాన్లు ట్యూబు లైట్లు అందజేశారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు.విద్యార్థులు ఆదిశగా పయనించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వి .మహేష్, వి. భవాని,లింగరాజు తోపాటు పాఠశాల ఇంచార్జ్ ఎస్ ఓ శారద పాఠశాల ఉపాధ్యాయ పాల్గొన్నారు.

జీవో 343 ప్రకారం ఉపాధి కల్పించాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

జీఓ 343 ప్రకారం ఉపాధి కల్పించాలని కోరుతూ మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రజకసంఘం నాయకులు మాట్లాడుతూ జీఓ 343 ప్రకారం రజకుల ఉపాధి కోసం మున్సిపల్‌కేంద్రంలోని ఏదైనా ఒక చేపలచెరువును తమకు కేటాయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రజకకమిటీ చైర్మెన్ ఆమనగంటి సైదులు, రజకులు ఉన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
బుధవారం 05 జులై 2023

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని వెంటనే గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం 329వ రోజుకు చేరింది. ఈ దీక్షకి చల్లురిచిన్నపోచయ్య, కనుగంటిశ్రీనివాస్ రెడ్డి, కొమ్మగానిశాంతయ్య గంధమల్లవెంకటేశం కలకుట్లకొమురయ్య, ఎలాగందులశ్రీనివస్ రచ్చనర్సింహులు, గంగశివ ,శ్యామలపరమేష్, లోకవెంకటేశం బందరిరాజు, గోలుసులశ్రీనివాస్ కటకంనగేష్ ,కటకంశివ , కటకంప్రశాంత్ కలకుంట్లఅశోక్, గోళికిరన్ ,కటకంరాజు కటకంగణేష్ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ ,ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -బొమ్మలరామారం

దోపిడీలు, అఘాయిత్యాలు చోటు చేసుకోకుండా ప్రజలు అప్రమితంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోనూ మంగళవారం పోలీస్ స్టేషన్ ముందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. గ్రామంలో కొత్తగా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.టు వీలర్, ఫోర్ వీలర్లను వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్, నెంబర్ ప్లేట్ సరైన పత్రాలు లేని వాహనాలను, తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజు, శ్రవణ్, జనార్దన్, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ మిలాకత్‌తోనే బండి మార్పు

- టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర

నవతెలంగాణ- రామన్నపేట



బీజేపీకి బీఆర్ఎస్ బీ టీం అని చెప్పుకుంటున్న క్రమంలోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ని మార్చి కిషన్ రెడ్డిని నియమించడంతో ఆ రెండు పార్టీలు మిలాకత్ అయ్యాయని స్పష్టంగా తెలుస్తుందని టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ అధిష్టానం తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ను సీఎంగా కూర్చోబెట్టడానికి అనేక కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ఎలాగైనా సరే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాకుండా చేయడానికి రాజకీయ వ్యూహాలు పన్నుతూ బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్‌తో రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

కనీస వేతనమివ్వాలని స్వీపర్ల ధర్నా

నవతెలంగాణ- భువనగిరి



సుమారు 40ఏళ్లుగా పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం లేదని ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు గాది చంద్రయ్య ప్రధాన కార్యదర్శి వడ్డమాను నరసింహ మాట్లాడారు. 35- 40 సంవత్సరంల నుండి ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్లుగా పనిచేస్తున్నా రూ.1623 , రూ.4వేల వేతనం పొందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూకుంట రమేష్, శ్రీశైలం, బాలమణి ఉద్యోగులు పాల్గొన్నారు

ప్రభుత్వ విప్ సునీతకు సన్మానం

నవతెలంగాణ- ఆలేరు



ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసం వద్ద ఆలేరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, శారాజీపేట సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, సీనియర్ నాయకులు సముద్రాల కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, బి ఆర్ ఎస్ విపట్టణ అధ్యక్షులు బింగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పలకలు పంపిణీ

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని కునూరు గ్రామంలో చిన్నారుల తొలి విద్యాభ్యాసం కోసం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాశం మహేష్ 20 మందికి పలకలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి, ఉపాధ్యాయులు గిరిజ ,ఉష, భార్గవి, అంగని వాడి కేంద్రం ఉపాధ్యాయులు బుగ్గ బాలమని పాల్గొన్నారు.

సర్పంచ్‌కు సమ్మె నోటీస్ అందజేత

నవతెలంగాణ - ఆలేరురూరల్

ఈ నెల 6న మండలంలోని కొల్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ ఎదుట తలపెట్టిన సమ్మె నోటీస్‌ను గ్రామపంచాయతీ కారోబార్ గ్యాధపక రమేష్ మంగళవారం గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి ,సుగుణ ,కవిత ,బాలరాజు ,దేవయ్య ,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

హర్షితకు నోట్‌బుక్కులు అందజేత

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం శారాజపేట గ్రామానికి చెందిన హర్షిత అమ్మానాన్నను కోల్పోయింది. విషయం తెలుసుకొని గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు హర్షిత ఎనిమిదవ తరగతి చదువుతున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నోటుబుక్కులు అందజేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హర్షిత చదువుకు కావలసిన అన్ని వసతులు ఎల్లవేళలా ముందుండి చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

7న వ్యకాస జిల్లా సమావేశం

నవతెలంగాణ - భువనగిరి

ఈ నెల7వ తేదీన సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్టు ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు హాజరుకానున్నట్టు తెలిపారు.

తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

తెలంగాణ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశానికి 5న బుధవారం ఉదయం 10గంటలకు మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో సెలక్షన్ జరుగుతుందని మండల విద్యాధికారి జంగిటి.కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ, 5వ,తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు. విద్యార్థులు బోనాఫైడ్, ఆధార్‌తో పాటు, ఫామ్ నింపుకొని రావాలని పేర్కొన్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -వలిగొండ రూరల్



మండలంలోని రెడ్లరేపాక గ్రామంలోఈదురు గాలులకు ఇంటి పై కప్పు లేచిపోయిన బాధితులకు మంగళవారం స్థానిక శాసన సభ్యులు ఫైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో ఆర్థిక సహాయం అందజేశారు. రామిడి మల్లారెడ్డికి రూ.50 వేలు,కొమ్ము నరేష్‌కు రూ.50 వేల రూపాయలు, పాక్షికంగా నష్టపోయిన జువ్వాగాని నారాయణకు రూ.25 వేలు, కందుల నర్సింహకు రూ.25 వేలు,కందుల అంజయ్యకు రూ.25 వేల ఆర్థిక సహాకం స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాద శంకర్ గౌడ్, ఎంపీటీసీ నోముల మల్లేష్, రేపాక సందీప్ రెడ్డి,చెవ్వ అశోక్,రావి శ్రీనివాస్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు సిరికొండ జహంగీర్,కందుల శ్రీను,కందుల మహేష్,కందుల ప్రవీణ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా చంద్రమౌళి

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన చింతకింది చంద్రమౌళి పద్మశాలి సంఘం యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు చిక్క వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన ఎన్నికల్లో చంద్రమౌళి జిల్లా ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ రావు, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పద్మశాలి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకన్న, కార్య నిర్వాహక అధికారి నల్ల యాదగిరి, ఉపాధ్యక్షుడు గుండు ప్రసాద్, ఎ.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సాయిధ పోరాట నెత్తుటితిలకం దొడ్డి కొమరయ్య



నవతెలంగాణ -భువనగిరి

తెలంగాణ రైతాంగ సాయుధ విప్లవ పోరాటం నెత్తుటి తిలకం మన దొడ్డి కొమురయ్య అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జి.రఘుపాల్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సుందరయ్య భవన్‌లో దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతి కార్యక్రమం ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జి. రఘుపాల్ , జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం ,భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన మహత్తర తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో ముందు బాగా నిలిచి దున్నేవారికి భూమి కావాలని దొరలకు వ్యతిరేకంగా ఉద్యమం నడిపారన్నారు. ఆనాడు వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో 4,000 మంది త్యాగధనులు ప్రాణాలర్పించారని తెలిపారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం వల్ల ఎందరో పేద, కౌలు రైతులు దొరల దోపిడీ నుండి కొంత విముక్తి పొందారని, వ్యవసాయ మీద వచ్చే ఆదాయంతో ఆ బిడ్డల్ని చదివించుకున్నారన్నారు. ఆ బిడ్డలే ఇవాళ తెలంగాణలో నూతన మార్పు కోసం ప్రభుత్వాల మెడలు వంచుతున్నారు. జరుగుతున్న అనేక పోరాటాలకు ఎజెండాలకు దారి చూపిందన్నారు. ఎందరో యోధానుయోధుల వీర గాధలే ఈనాటి పోరాటాలకు స్ఫూర్తినిస్తున్నాయి కానీ వారు కోరుకున్న గ్రామ స్వరాజ్యాన్ని కూలదోస్తున్న శక్తులు నేడు పెరుగుతున్నాయన్నారు .కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలైన స్థితిలో దుర్భరంగా మారింది .నిరుద్యోగం ,ధరల పెరుగుదలలతో మధ్యతరగతి బాధలు అనేకం అన్నారు .మనుస్మృతినే రాజ్యాంగంగా పరిగణిస్తూ సాధించుకున్న కాలరాస్తున్నారు. స్త్రీలు ,సామాజిక తరగతుల జీవితాల్లో వచ్చిన మార్పుని వందల ఏళ్ళు వెనక్కి నెడుతున్నారు. బిజెపి పాలకుల రాక్షసకృత్యాలు పసిగట్టలేని తెలంగాణ ప్రజలు అక్కడక్కడ కొందరిని గెలిపించి కొరివితో తల గోక్కుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలకు, అమలు చేసిన దానికి పొంతన లేదని ఇండ్లు లేక పేదలు , స్త్రీలు ,పిల్లలు ,వృద్ధులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహ, మాటూరి బాలరాజ్, దాసరి పాండు, రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఆఫీస్ కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ ,నాయకులు ఎస్కే లతీఫ్, మధ్యపురం బాలనరసింహ, పాక జాంగిర్ ఉన్నారు.

భువనగిరిరూరల్ :తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కలెక్టర్ పమేలా సత్పతి నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి మంగళవానం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించగా కొమురయ్య చిత్ర పటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించుకున్న తరువాత మహనీయులను గౌరవించుకుంటున్నామన్నారు. అందులో భాగంగా దొడ్డి కొమురయ్య వర్ధంతిని అధికారికంగా జరుపుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారి సంక్షేమానికి పాటుపడుతున్నదన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా 2017 సంవత్సరం నుండి ఇప్పటి వరకు జిల్లాలో 32 వేల మంది లబ్ధిదారులను గుర్తించి ఇప్పటి వరకు 19 వేల మందికి గొర్రెల యూనిట్లను గ్రౌండ్ చేసిందన్నారు. అందుకు రూ.232 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లు, స్కాలర్‌షిప్స్‌లు, స్టడీ సర్కిల్స్ వినియోగించుకొని విద్య, ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ డి .శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడని, దొరలు, భూస్వాముల దౌర్జన్యానికి ఎదురు నిలిచి తన ప్రాణాలర్పించారన్నారు. తెలంగాణ సమాజంలో అన్యాయాలను ఎదురించే ధైర్యం ఇలాంటి మహనీయుల స్ఫూర్తి వల్లనే వచ్చిందన్నారు. గతంలో నిర్లక్ష్యానికి, అసమానతలకు గురై తెలంగాణ సాధించుకున్న తర్వాత అందరిని గౌరవించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు బీరు మల్లయ్య, తోటకూర అనూరాధ, జిల్లా వెనుకబడిన తరుగుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, జిల్లా మైన్స్ ఎడి వెంకటరమణ, కలెక్టరేట్ ఎఓ నాగలక్ష్మి, సూపరింటెండెంట్లు నాగేశ్వరాచారి, గిరిధర్, రామారావు, రామ్మూర్తి, జిల్లా గొల్ల కురుమ సంఘ అధ్యక్షులు గవ్వల నర్సింహ్మ, వైస్ ప్రెసిడెంట్ పేరవు రాములు, జె.సత్యనారాయణ, ప్రతినిధులు మహేందర్, బాలరాజు, కడారి వెంకటేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు పుట్ట విరేష్ యాదవ్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్, మేకల బాలకృష్ణ యాదవ్, జని వెన్నెల, కోఆర్డినేటర్ అవిషేటి రమేష్ , పోతుల వెంకటేష్, నరాల వెంకటస్వామి యాదవ్, ఎంపీటీసీ రాసాల మల్లేష్, అశోక్, పరమేష్, బాలు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం దొడ్డి కొమరయ్య



77వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య పాత్ర మరువలేనిదని వివరించారు. వారి ఆశయ సాధనకై మనమందరం ఎల్లప్పుడు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.భూమికోసం ముక్తి కోసం పోరాడిన మహా మనిషి దొడ్డి కొమురయ్య అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్,మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, కర్రే. వెంకటయ్య కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్, మోటకొండూరు జెడ్పీటీసీ పల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం , వర్ల కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ జల్లి నరసింహులు, వార్డు కౌన్సిలర్ బేతి రాములు, జూకంటి శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం పార్టీ కార్యాలయం ఆవరణలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కళ్లెపు అడవయ్య, ఎలగందుల సిద్దులు, నాగరాజు, శ్రీనివాసు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడుదొడ్డి కొమురయ్య స్ఫూర్తితో గొర్రెల మేకల పెంపకందార్లు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గొల్ల కురుమల పక్షాన పోరాడాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో ఆ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు దుర్గం అయిలయ్య,నెల్లికంటి జంగయ్య,స్థానిక గ్రామ సంఘం సభ్యులు తంగెళ్ల బుచ్చయ్య,చంద్రయ్య,బాతుక కొమురయ్య,మైల ప్రకాశ్,బాతుక లింగయ్య,పర్వతాలు,గడ్డమీది రాములు,యాదయ్య,కౌడె రమేశ్,బీరప్ప,అన్నం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు .



రామన్నపేట : మహనీయులు దొడ్డి కొమురయ్య, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ల స్ఫూర్తితో ప్రజాసమస్యలపై పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు గాదె నరేందర్ పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి ,అల్లూరి సీతారామరాజు జయంతోత్సవాలను ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, కందుల హనుమంతు, పిట్టల శ్రీనివాస్, గన్నబోయిన విజయభాస్కర్, సీఐటీయూ జిల్లా నాయకులు గొరిగే సోములు, మునుకుంట్ల లెనిన్ పాల్గొన్నారు.

మండలకేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా పోరాట సమితి ఆధ్వర్యంలోకొమురయ్య చిత్రపటానికి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గొరిగే నరసింహ, మోటె లక్ష్మణ్, ఈతపుల రాజు, దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటు అధ్యక్షులు మిర్యాల మల్లేష్, బీరప్ప, మోటే మల్లేష్, వరికల్ గోపాల్, చిట్టిమళ్ళ శ్రవణ్ కుమార్, అర్రూరి సత్తయ్య, ఉయ్యాల లింగస్వామి గౌడ్, గండు అంజయ్య యాదవ్, మోటె రాములు, మెట్టు అంజయ్య, బొడ్డుపల్లి కాడయ్య, మొగిలి కృష్ణ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో సింగల్ విండో చైర్మెన్ బాల్ నరసయ్య నివాళులర్పించారు..ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సత్యనారాయణ, జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు బుడుమ శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు ఉపేందర్ ముదిరాజ్, బుడుమ వెంకటేష్, మల్లేశ్, పాండు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : తెలంగాణ విప్లవ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య , మున్సిపల్ కమిషనర్ బి నాగిరెడ్డి , వార్డు సభ్యుల జిట్టా వేణుగోపాల్ రెడ్డి , బానోత్ వెంకట్ నర్సింగ్ నాయక్ , అధికారులు, నాయకులు తుమ్మల పాండు, సిబ్బంది , పాల్గొన్నారు.

రాజాపేట: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, అఖిలపక్ష నాయకులు కాకల ఉపేందర్, కుట్యూరి అశోక్ గౌడ్, సట్టు తిరుమలేష్, దాచేపల్లి రాజు, మర్ల నాగరాజు, చీర మహిపాల్, గవ్వల సిద్దేశ్వర్, జూకంటి బాలస్వామి, ఎర్ర గోకుల జస్వంత్, బీరప్ప, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు:పేదల పక్షాన నిలబడి పోరాడిన దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని చెరువు కట్ట చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు నిమ్మల శ్రీనివాస్, పట్టూరి భద్రయ్య, పురుగుల నర్సింహ, బోడ భాస్కర్, బుంగ యాదయ్య, కె.జనార్ధన్, పాండు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో నేటి యువత ఉద్యమంచాలని జిఎంపిఎస్ జిల్లా సహయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ అన్నారు.మంగళవారం కొమరయ్య 77వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో బ్రాహ్మణపల్లి కుడలి వద్ద కొమరయ్య చిత్రపటానికి పూళ మాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా అయన మట్లాడుతు తెలంగాణ గొర్రె ల మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో నాటి నుండి నేటి వరకు నిర్వహించిన పోరటాల ఫలితంగా నే దొడ్డి కొమరయ్య వర్ధంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారిచేయడం హర్షించనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు శ్రీ రాములు, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మంద కిరణ్ కుమార్,బానోతు మల్లేష్, పెరుమండ్ల స్వామి, గట్టయ్య, బి అశోక్, పొట్ట నరసమ్మ, ఈశ్వరమ్మ, వి చిన్నమ్మ ,లక్ష్మీ, జంగమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మంగళవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం పాలకులకు ఎదురొడ్డి పోరాడి కొమురయ్య తొలి అమరుడయ్యాడన్నారు. నేటి యువత కొమురయ్యను



ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నం బాలరాజు, కొండె శ్రీశైలం, చెవ్వెళ్ల వెంకటేశం, గుండెబోయిన అయిలయ్య, కడగంచి చరమందరాజు, నారి బాలరాజు, మల్లేశం, సైదులు, శివశంకర్, కార్తీక్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీపీఆర్‌పీఏ జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం ఆలేరు పట్టణంలో ఎస్‌టీఓ కట్టా శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బొమ్మ కంటి బాలరాజు మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీన పెన్షనర్లకు పెన్షన్లు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కడారు రమేష్ బాబు, బొమ్మ కంటి బాలరాజు,రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, జిల్లా సభ్యులు ఎం. బాలేశ్వర్ ,వై .బుగ్గయ్య,, పి .రాజయ్య ,కే .సత్తయ్య, జి. లక్ష్మీనారాయణ, వి.ఆనందం, హలీముద్దీన్, జగన్మోహన్,. యాదగిరి, కార్యాలయ సిబ్బంది , యాదగిరి, పాల్గొన్నారు.

రామన్నపేట : పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ (ఫ్రెండ్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. యల్ అరుణ డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రామన్నపేట ఎస్‌టీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షనర్లకు ప్రతినెల 1వ తేదీన పెన్షన్ చెల్లించాలని, డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కుకుడాల గోవర్ధన్, యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు దాసరి అంజయ్య, నాయకులు చెరక సత్తయ్య బోయ లక్ష్మయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణకేంద్రంలోని ఎస్‌టీఓ కార్యాలయంలో అధికారి కమలకు వినతిపత్రం అందజేశారు. పెన్షనర్లకు ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్ చెల్లించాలని, నూతన



పీఆర్‌సీని ప్రకటించాలని, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌ను అమలుచేస్తూ అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యాన్ని అందించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలు మంజూరుచేయాలని, 398 రూపాయల వేతనంపై పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్.అరుణ, దాసరి అంజయ్య, సత్తయ్య, బుచ్చిరెడ్డి, బోయ లక్ష్మయ్య పాల్గొన్నారు.



ఫీజుల దోపిడీని నియంత్రించండి

నవతెలంగాణ-రాజాపేట

రాష్ట్రంలోని ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న ఫీజుల రీయింబర్స్‌మెట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాజపేట మండల కేంద్రంలో ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో చేపట్టిన చేపట్టిన నిరసన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మూడవత్ రవీందర్, నాయకులు బి. శ్రీకాంత్, ఎం .దేవదాస్, ఎం శ్రీకాంత్, కందుకూరి శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పిల్లలు బడికి వెళ్లేలా కృషి చేయాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రమాదకర ప్రాంతాలలో ఉన్న పిల్లలను గుర్తించి సదుపాయాలను కల్పించాలని, పిల్లలు బడికి వెళ్లేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించగా, అయన మాట్లాడారు. కేంద్ర హోం శాఖ అధ్వర్యంలో తప్పిపోయిన, పారిపోయిన, నిరాధారణకు గురవుతున్న బాలలను గుర్తించి తిరిగి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడమే ధ్యేయంగా చేపట్టిన కార్యక్రమమే ఆపరేషన్ ముస్కాన్ అని అన్నారు. జిల్లాలో తప్పిపోయున చిన్నారులు, బాలకార్మికులు,బస్టాండ్ల వద్ద, రైల్వే స్టేషన్ల వద్ద భిక్షాటన చేస్తున్న బాలలు, ఇంటినుండి పారిపోయి రావడం, ఫ్యాక్టరీలు, కిరాణా దుకాణాలు, దాబాలు, హోటల్‌లో అన్ని రకాల వ్యాపార సంస్థలలో వెట్టి చాకిరీ చేస్తూ గడుపుతున్న చిన్నారులను గుర్తించి వారిని వారి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. ఈ నెల 31వరకు పోలీసు శాఖ, కార్మిక శాఖ, విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, రెవిన్యూ శాఖ, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యాచరణ రూపొందించుకొని ఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి అన్నపూర్ణ, ఏసీపీ వెంకటరెడ్డి, చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్ బండారి జయశ్రీ, వైద్యాధికారి వినోద్, లేబర్ ఆఫీసర్ మోహిజుద్దీన్, మండల విద్యా శాఖ నాగవర్ధన్ రెడ్డి, సభ్యులు మల్లేశం, శివరాజ్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు, పోలీస్ అధికారులు మహేందర్ రెడ్డి , సురేష్ కుమార్, పోలీస్ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మల వెంకన్నకు పరామర్శ

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రముఖ ఫొటోగ్రాఫర్, జాతీయ అవార్డు గ్రహీత బొమ్మలవెంకన్న కంటి శస్త్ర చికిత్స చేయించుకున్నారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి మంగళవారం వెంకన్న ఇంటికి వెళ్లి పరామర్శించారు.అతని ఆరోగ్య విషయాలను తెలుసుకుని ముచ్చటించారు. అనంతరం వివిధ దేశాలలో జరిగిన ఫొటో ఎగ్జిబిషన్లలో పాల్గొన్న ఆయన్ను



అభినందించారు.దేశ ఖ్యాతిని వివిధ దేశాలకు వ్యాప్తింపజేసిన వాసిగా బొమ్మలవెంకన్న పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాయపూడి వెంకటనారాయణ, అనంతగిరి జెడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషనాగేంద్రబాబు, నాయకులు దున్న ప్రవీణ్ పాల్గొన్నారు.

వంగవీటి మోహన్‌రంగా ఆశయాలను సాధించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

నిరంతరం పేదల అభ్యున్నతి కొరకు కృషిచేసిన వంగవీటి మోహన్‌రంగ ఆశయసాధనకు యువత కృషి చేయాలని పలువురు మునూరుకాపు సంఘం నాయకులు అన్నారు.మంగళవారం పట్టణంలోని రాజీవ్‌చౌక్ సెంటర్‌లో ఆయన 76వ జయంతి సందర్భంగా మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు సన్నీరు మురళి ఆధ్వర్యంలో మోహన్‌రంగ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.50 కేజీల భారీ కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు.అనంతరం సినీ నటుడు ఎస్వీ రంగారావు జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, నాయకులు తోట శ్రీను, ఎంపీటీసీ శంకర్‌శెట్టి కోటేశ్వరరావు, దాసరి శ్రీనివాస్, చిన్న పసుపులేటి బుజ్జి, చాపగోవిందు, ఆరెనవీన్, చందు, సాయి, జగదీష్, ఆవులు గోపి, పారా వెంకటేశ్వర్లు, చింతపండు సత్యం, పసుపులేటినర్సింహారావు, మిర్యాలనాగేశ్వర్‌రావు, ధూళిపూడి మోహన్, కంబాలనరేష్, కంబాల ప్రసాద్, చందు,సాయి, జగదీష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

నాగారం :ఈనెల 7న భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అనంతుల రామయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.60 ఏండ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు రూ.5 వేల పెన్షన్, ఇళ్ల స్థలాలు, పెండింగ్ క్లయిమ్స్, నిధుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మికులు మల్లెపాక సోమయ్య, ఎలుక కాంతయ్య, శేఖర్, ఎలుకసైదులు, పాపయ్య,రవిశంకర,బొజ్జగోపాల్ పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఎంపీపీ నెమ్మాది భిక్షం కాలుకు తొంటి నరం తెగి సూర్యాపేటలోని శివజ్యోతి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంగళవారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.ఎంపీపీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ తంగెళ్లగూడెం గ్రామ ప్రధాకార్యదర్శి కాకునూరి సంతోష్ గౌడ్, గ్రామ యూత్ అధ్యక్షుడు కాకునూరి నాగరాజుగౌడ్, నాయకులు కాకునూరి కాశీం, కాకునూరి బాబురావు, నక్కల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

7న కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

నవతెలంగాణ-మోతె

ఈనెల 7న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని భవన నిర్మాణకార్మికసంఘం మండల అధ్యక్షులు ఒగ్గుసైదులు కార్మికులకు పిలుపు నిచ్చారు.ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన గోకుల్‌సాయి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణానికి చెందిన బచ్చలకూరి గోకుల్ సాయి రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యాడని అతని తండ్రి కమలాకర్ మంగళవారం తెలిపారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా క్రీడాకారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శనకనబరిచినందుకు రాష్ట్ర స్థాయి అండర్-13 పోటీల్లో జిల్లా నుండి గోకుల్ సాయి ఎంపికయ్యాడ న్నారు.కోదాడ



పట్టణంలో ఒక ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి చదువు తున్నాడని తెలిపారు. గోకుల్‌సాయి మాట్లాడుతూ .తల్లిదండ్రుల ప్రోత్సా హంతో క్రీడలలో రాణించ గలుగు తానున్నానని తెలిపారు. అనంతరం గోకుల్‌సాయిని బ్యాడ్మి ంటన్ అసోసియేషన్ సభ్యులు, సీఐ రామలింగారెడ్డి, ఎస్సై వెంకట్‌రెడ్డి అభినందించారు.

మాధవరెడ్డి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు

- **విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మాధవరెడ్డి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలపరిధిలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన ఆ పార్టీ నాయకులు నారాయణ మాధవరెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు.గ్రామంలోని వారి స్వగృహానికి మంత్రి విచ్చేసి మృతదేహంపై పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ వార్డు సభ్యుడు నిమ్మల ప్రవీణ్ తండ్రి నిమ్మల వెంకన్న పక్షవాతంతో బాధపడుతుండగా ఆయన్ను పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ మండలి మల్లయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొండ జానకిరాములు, గ్రామశాఖ అధ్యక్షులు మామిడి నాగయ్య, మండలి



కృష్ణ, సర్పంచులు చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాయిలి శ్రీను, నారాయణలింగారెడ్డి, బొల్లెద్దు వినయ్, ఎల్లాంలజగన్, నగేష్, బాలమల్లు, రవియాదవ్ పాల్గొన్నారు.



సంఘాల బలోపేతం కోసం కార్మికులు ఐక్యంగా ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

కార్మిక చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని, తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్యంగా ఉండాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.మంగళవారం ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షుడు దంతాల రాంబాబు అధ్యక్షతన ఆ సంఘం ప్రాంతీయ కౌన్సిల్ సమావేశం స్థానిక ధర్మభిక్షం భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ సాధించిన 42 కార్మిక చట్టాలను నరేంద్రమోడీ ప్రభుత్వం సవరణల పేరుతో రద్దు చేసే ప్రయత్నం చేస్తుండగా సీఎం కేసీఆర్ దాన్ని సమర్థిస్తున్నారని విమర్శించారు.రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఆర్టీసీ సమన్వయ కమిటీల గుర్తింపు రద్దు చేసి ఎన్నికలు నిర్వహించకుండా అడ్డుకుంటే ఎన్నికల కోసం హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని గుర్తు చేశారు.ఈ కార్యాక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు దంతాల రాంబాబు, గౌరవ అధ్యక్షులు చామల అశోక్ కుమార్, సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బోర వెంకటేశ్వర్లు, నియోజవర్గ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, దీకొండ శ్రీనివాస్, గాలి కృష్ణ, పెంద్రకృష్ణ, రమేష్, తాళ్ల సైదులు, హరి, ఎడెల్లి శ్రీకాంత్,జానయ్య,గోపి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులపై జీఎస్టీ ఎత్తివేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

బియ్యం, పాలు, లస్సీలాంటి వస్తువులపై జీఎస్టీ ఎత్తివేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్రం ఖజానాను నింపుకునేందుకు ప్రజలపై అడ్డగోలు పన్నులు వేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు మౌనంగా ఉంటే భవిష్యత్‌లో పీల్చే గాలికి, నిద్రలో వచ్చే కలలకు కూడా జీఎస్టీ విధించినా ఆశ్చర్య పోవ-నవసరం లేదని ఎద్దేవా చేశారు.



నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకోవాలి

నవతెలంగాణ-అర్వపల్లి

నాటిన ప్రతి మొక్కనూ కాపాడుకోవాలని ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని కుంచమర్తి గ్రామంలో మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉగ్గం ఉపేంద్ర లింగరాజు గ్రామపంచాయతీ కార్యదర్శి రవీందర్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు దుబ్బాక యల్లంరాజు, రైతు కోఆర్టీనేటర్ గౌసుద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ ఏడుకొండలు, వార్డ్ సభ్యులు, మన్నే మౌనిక లింగరాజు, పానుగంటి సుహాసిని జానీ తవిటి భాగ్యమ్మ మేడి వీరస్వామి గ్రామస్థులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-నాంపల్లి

గత సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడంలో విఫలమైందని, వాటిని అమలు చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ హామీలను విస్మరించారని ఆరోపించారు. రైతులకు లక్ష రూపాయల వరకు పంట రుణాలు మాఫీ చేస్తానని చెప్పి కేవలం ఐదు శాతం మాత్రమే చేసి రైతులకు ఇచ్చిన హామీ పట్ల కెసిఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ గడువు 4 నెలలే ఉందని మిగిలిన 95శాతం రైతులకు రుణమాఫీ ఎప్పుడు చేస్తారని



ప్రశ్నించారు.డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016 ఇస్తానని చెప్పి మోసం చేశారని విమర్శించారు. అనంతరం పార్టీ మండల కమిటీని ఏర్పాటు చేశారు.మండల అధ్యక్షులుగా మోగుదాల పార్వతమ్మ, ఉపాధ్యక్షులు మేకల యాదగిరి, చెన్నోజు భీష్మాచారి, పోలే ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా మంగి మహేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు దానబోయిన నరేష్, అధికార ప్రతినిధి నాగంటి యాదగిరి,సాధనాల శ్రీనివాస్ కోశాధికారి గజ్జల ధర్మారెడ్డి, సహాయ కార్యదర్శి రమావత్ సుజాత లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల లింగయ్య, నెట్టు శ్రీకాంత్, ఎద్దుల రాములు, దాసరి గరీబ్, వంగూరి యాదగిరి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలంపాట వాయిదా

నవతెలంగాణ-డిండి

డిండి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించాల్సిన తైబజార్ వేలంపాటను వాయిదా వేస్తున్నట్లు డిండి పంచాయతీ కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అనివార్య కారణాలతో కొన్ని రోజులపాటు తైబజార్ వేలంపాటను వాయిదా వేశామని తెలిపారు.అధికారుల నుండి స్పష్టమైన సమాచారం వచ్చాక మళ్లీ తైబజారు వేలం పాటను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-డిండి

ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంపెల్లి పర్వతాలు కుటుంబానికి మండలకేంద్రంలోని



యువత చేయూత ఆధ్వర్యంలో మంగళవారం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, ఎటి. కృష్ణ, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్, నూనె జనార్దన్, కొర్ర మధు, కొంపల్లి వేణుగోపాల్, పొట్టబత్తిని వెంకటేష్, మునగపాటి శ్రీను, అవుట మల్లేశ్, కటికర్ల లింగమయ్య బుషిపాక గోవర్దన్ నూకం అంజనేయులు,జలూరి మహేష్, సింకారు సైదా తదితరులు పాల్గొన్నారు.

సమ్మెనోటీసు అందజేత

నవతెలంగాణ-మేళ్లచెర్వు

తమ సమస్యలను పరిష్కరించాలని జీపీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో నేటి నుండి సమ్మె చేస్తున్నట్టు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు తెలిపారు. మంగళవారం ఈ విషయమై ఎంపీపీ గొట్టే పద్మావతిసైదేశ్వర్‌రావుకు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్



అధ్యక్షులు, కార్యదర్శులు, సాధ వెంకన్న, సీహెచ్.వెంకటి, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, వెంకయ్య, ఉప్పలమ్మ, సైదులు, జ్యోతి, ఆనంద్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాగారం

మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిప్పలపల్లి మహేష్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు.విషయం తెలుసుకున్న వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల వారి కుటుంబసభ్యులకు రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలనాయకులు కూరం వెంకన్న, చిప్పలపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లేశ్

హాజరైన ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, నోముల‌భగత్ దుదిమెట్ల, గెల్లు, కంచర్ల

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని రాష్ట్ర కురువ సంఘం నాయకులు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేష్ , స్థానిక ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, గొర్రెల మేకల పెంపకం దారుల సహకార యూనియన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వమే ప్రధాన కారణం అని తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర అని తలుచుకోగానే మొదటగా స్మరణకు వచ్చే వ్యక్తి దొడ్డి కొమురయ్య అని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కడివెండి గ్రామంలో ఒక సాధారణ కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబములో జన్మించిన కొమరయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవ్వడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమన్నారు. దొడ్డి కొమురయ్య సోదరుడు దొడ్డి మల్లయ్య ఆంధ్రమహాసభ కమిటీ సభ్యుడిగా పనిచేసేవాడని, తన అన్న ప్రభావం చేతనూ, దొరల దురాగతాలు ఎదిరించడానికి ఆంధ్రమహాసభయే చక్కని వేదిక అని గ్రహించిన కొమరయ్య కూడా సంఘంలో చేరి దొరలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించేవాడు అని దొడ్డి కొమురయ్య త్యాగాలను గుర్తు చేశారు. ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్





పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భువనగిరి, యాదగిరిగుట్ట జడ్పిటిసిలు సుబ్బూరు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, పిర్జాదిగూడ కార్పొరేటర్ కౌడి పోచన్న, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, సర్పంచ్ బొమ్మరేవు సురేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు, ఓం ప్రకాష్ గౌడ్, జక్క రాఘవేందర్ రెడ్డి, వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొనపురి కవిత రాములు, కురుమ సంఘం నాయకులు నర్సింహులు, డోకే బాలకృష్ణ, గొల్ల కురుమ సంఘం నాయకులు పుట్ట వీరేష్ యాదవ్, సురేష్ యాదవ్, జీఎంపీఎస్ నాయకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ బండారు నరసింహ, జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, జిల్లా నాయకులు ఉడుత బాలకృష్ణ, బుడమ శ్రీశైలం, కడం బీరప్ప, ఐలయ్య, పాక జహంగీర్ పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని శారాజిపేట గ్రామంలో బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య సహకారంతో గ్రామస్తులకు ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు దూడల అనిత, భువనగిరి యూత్ పార్లమెంట్ సభ్యులు కాన్రాజు శివశంకర్ ,నాయకులు పెండాల నాగరాజు రచ్చ ఆంజనేయులు మొరిగాడి శ్రీనివాస్, శ్రీధర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో 12 వ వార్డుకు చెందిన ఎండి .అబ్బాస్, ఎండి .కాశీమ్, సుంకరి సిద్దయ్య లు ఆరోగ్యంతో ఇటీవల మరణించగా, మృతుల కుటుంబాలను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించారు. కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జైనుద్దీన్, కలకుంట్ల లోకేష్ , జుకంటి సంపత్, బీమగాని ప్రభు,యూత్ ఆలేరు టౌన్ వైస్ ప్రెసిడెంట్ కాసుల భాస్కర్,జుకంటి ఉప్పలయ్య,పట్టణ మైనారిటీ అధ్యక్షులు ఎండి బాబా,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదగాని హరిశంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆలేర్ పట్టణంలో మంగళవారం వైఎస్ఎన్‌గార్డెన్ లో మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమంలో బాగంగా , ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 9 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు నిర్వహించిన బైక్ ర్యాలీనిర్వహించారు. దొడ్డి కొమరయ్య, స్వామి వివేకానంద విగ్రహాలకు పూల మాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో చిరిగే శ్రీనివాస్, దీపక్ కుమార్ తివారీ, మున్సిపల్ కౌన్సిలర్ సంగు భూపతి, జాంగిర్ , దశరథ,తౌట మల్లయ్య, పసుపునూరి వీరేశం , జాలపు వనజా రెడ్డి, పస్తం ఆంజనేయులు, శ్రీ కంతుల శంకర్, యెలగందుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు ప్రతి కార్యకర్త సంపూర్ణంగా అవగాహన కల్పించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, మైత్రి గౌడ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ రామన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో మహజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జీఆఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి గర్దాసు సురేష్, అసెంబ్లీ కన్వీనర్ మహిళా నరసింహ, అసెంబ్లీ కో కన్వీనర్ మాడూరి ప్రభాకర్ రావు, పల్లపు దుర్గయ్య, యువమోర్చా అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు శానగొండ మల్లికార్జున చారి, తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు:ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా జనసంపర్క్ అభియాన్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో, మండలంలోని గ్రామాల్లో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్తారక్ బోనం రాంరెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ కె.నాగార్జునరెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు, నాయకులు పోచం సోమయ్య, దీటి సందీప్, జినుకల మల్లయ్య, అండెం సుధాకర్ రెడ్డి, యాకేష్, శ్రీను, మధు, రాము, సతీష్, నర్సింగ్, మహేష్, బాలనర్సయ్య, నర్సింహ, వెంకన్న, దయాకర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రతి కార్యకర్త రోజుకు గంటపాటు పార్టీ కోసం పనిచేయాలని మాజీ ఎంపీ, బీజేపీ నాయకులు బూర నర్సయ్యగౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణకేంద్రంలోని పద్మశ్రీ ఫంక్షన్‌హాల్‌లో మేరా బూత్ సబ్ సే మజ్బూత్ ముగింపు సమావేశం నిర్వహించారు. నర్సయ్యగౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బందారపు లింగస్వామి, దూడల బిక్షంగౌడ్, రమణగోని శంకర్, పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఉడుగు వెంకటేశ్‌గౌడ్, దాసోజు బిక్షమాచారి, రాధారపు సత్తయ్య, కాసుల వెంకటేశం, పంతంగి రంజిత్, గోశిక నీరజ, తడక సురేఖ, ఆలె చిరంజీవి, కడారి కల్పన, వనం ధనుంజయ, పబ్బు వంశీ, బాతరాజు లింగస్వామి, చీకూరి వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే విడుదలచేయాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ పిలుపుమేరకు ఆ సంఘం నాయకులు 65వ నెంబర్ జాతీయ రహదారిపై సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో పున్న శివప్రసాద్, బోయ నవీన్, ఎర్ర గౌతమ్, శ్రావణ్, దిలీప్, సందీప్, శ్రీధర్ పాల్గొన్నారు.

మోత్కూరు : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, ఎన్ఎస్ యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు చేడె అంబేద్కర్, జిల్లా కార్యదర్శులు గనగాని నగేష్, ఆవుల సాయిప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- భువనగిరి రూరల్



భువనగిరి మండలంలోని అనాజిపురం, చందుపట్ల, అనంతారం గ్రామలలో హెల్త్ సబ్ సెంటర్, బీసీ కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు (సిపిఎం నాయకురాలు) ఎదునూరి ప్రేమలత మల్లేశం, (సిపిఎం నాయకురాలు) ఎంపిటిసి గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ గౌడ్, చందుపట్ల సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి, అనంతారం సర్పంచ్ చిందం మల్లికార్జున్, సామల వెంకటేష్, టిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు జనగాం పాండు, నీల ఓం ప్రకాష్ గౌడ్, నాయకులు జక్క రాఘవేందర్ రెడ్డి, జమ్ముల రమేష్, సిల్వేరు మధు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనంతారంలో ఎమ్మెల్యేకు నిరసన సెగ..

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో అభివృద్ధి పనులు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తున్నప్పుడు గ్రామానికి సంబంధించిన దళితులు దళిత బంధు పథకం ఎప్పుడు ఇస్తారని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ప్రశ్నించారు. ఈ సందర్భంలో బీఆర్ఎస్ నాయకులు జనగాం పాండు వారితో దురుసుగా ప్రవర్తించి వారిని బెదిరించినట్లు ఆరోపించారు. మహిళలను చూడకుండా దుర్భాషలాడినట్లు మహిళలు ఆరోపించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి గొడవను సర్దుమనిపించారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-రాజాపేట

పట్టణానికి చెందిన చింతల మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగం మధు, కొన్నె విజయ్,బిర్రు సురేష్, ఎర్రగోకుల వినోద్, సంగం వేణుగోపాల్, సాధనబోయిన శంకర్, కోయ మధు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

'అందని శిక్షణా ధ్రువీకరణ పత్రాలు'

నవతెలంగాణ - భువనగిరి

గత కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో పారా మెడికల్ బోర్డు శిక్షణ ఇచ్చుటకు 428 జీవో ఇచ్చి ట్రైనింగ్ ఇప్పించిన నేటి వరకు సర్టిఫికెట్లు రాలేదని వెంటనే సర్టిఫికెట్లు ఇవ్వాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్యగౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆ సంఘం సమావేశం భువనగిరిలోని పాత వివేరా హోటల్ లో నిర్వహించారు. మళ్లీ తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి గారు 428 జీవో ఇచ్చి ఇచ్చినప్పటికీ ట్రైనింగ్ ఇవ్వలేదన్నారు. సుమారు రాష్ట్రంలో 50వేల మంది పారామెడికల్ బోర్డులో శిక్షణలో ఉన్నారన్నారు. తొమ్మిదేండ్లుగా తమకు ఎలాంటి గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అనంతరావుచారి, నల్గొండ జిల్లా అధ్యక్షులు డి ఎస్ ఎన్ చారి శ్రీనివాసరాజు, యాదాద్రి భువన జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవ , జిల్లా సెక్రెటరీ శంకర్, సుధాకర్ విశ్వనాథం వెంకటేశం పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ - భువనగిరి

స్థానిక 28వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ నిధుల కింద చేపడుతున్న సీసీ రోడ్డు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు మంగళవారం పరిశీలించారు ,నాణ్యత లోపం లేకుండా పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.

బెస్ట్ అవైలబుల్ స్కీంకు దరఖాస్తులు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లాలో చదువుకుంటున్న ఎస్సీ విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఇంగ్లీష్ మీడియం 1వ తరగతి (డే స్కాలర్), 5వ తరగతి (రెసిడెన్షియల్) విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం తేది. 01-04-2023 తరువాత రూ.1,50,000 లోపు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వారికి 2 లక్షల లోపు పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి ఉండాలని, కుల, ఆదాయ (మీ సేవా) ద్వారా పొందిన ధృవీకరణ పత్రాలు సమర్పించాలని కోరారు. ఈనెల 15వ తేదీ సాయంత్రం 5-00 గంటల వరకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి, రూమ్ నెంబర్.S.17, రెండవ అంతస్తు, కలెక్టర్ కాంప్లెక్స్, రాయగిరి, యాదాద్రి భువనగిరి కార్యాలయంలో సమర్పించాలని పేర్కొనారు. కలెక్టరేట్‌లో ఈనెల 20న ఉదయం 11.00 గంటలకు డ్రా తీయనున్నట్లు తెలిపార

అల్లూరి పోరాట స్ఫూర్తిని అలవర్చుకోవాలి

నవ తెలంగాణ-మోత్కూరు

మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ కోరారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని హైస్కూల్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ఎస్ నాయకులు నిమ్మల శ్రీనివాస్, పురుగుల నర్సింహ, పట్టూరి భద్రయ్య, బోడ భాస్కర్, బుంగ యాదయ్య, కె. జనార్దన్, బోడ దేవస్వామి, పాండు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వసతులు కల్పించాలి

నవతెలంగాణ - వలిగొండరూరల్



మండలంలోని ఆదర్శ పాఠశాలను మంగళవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో బాలుర మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతూ బయటకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఫర్దీన్, మనోజ్,మహేందర్,విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

మినీబుద్ధవనంలో బౌద్ధ పరిశోధకులు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హరిత విజయ విహర్ ప్రాంగణంలో ఉన్న మినీ బుధవనం బౌద్ధ పరిశోధకులను ఆకర్షిస్తుందని, బుద్ధవనం బుద్ధిస్ట్ ఎక్సపర్ట్ కన్సల్టెంట్, డా. ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. బుద్ధవనం ప్రత్యేకాధికారి మల్లేపల్లి లక్ష్మయ్య సలహా మేరకు ఢిల్లీ నుంచి వచ్చిన బౌద్ధ పరిశోధకులు డా. మాయా జోషి, ఆచార్య చౌడూరి ఉపేందర్ రావులకు, ఆయన మినీ బుద్ధవనం లోని అమరావతి, మధుర, గాంధార శిల్ప శైలిలో చెక్కి ప్రదర్శనలో ఉంచిన బోధిసత్వ తార, మైత్రేయనాథ, ధ్యాన బుద్ధ, స్థానక బుద్ధ శిల్పాల ప్రాశస్త్యాన్ని వారికి వివరించారు.ఈ శిల్పాలు తమనెంతో ఆకట్టుకొన్నాయని డా.మాయాజోషి, అచార్య ఉపేందర్‌రావు అన్నారు.ఈ కార్యక్రమంలో బుద్ధవనం డిజైన్స్ ఇంఛార్జి, డి.ఆర్. శాంసుందర రావు పాల్గోన్నారని శివనాగిరెడ్డి చెప్పారు.

విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కావాలి

నవతెలంగాణ-మర్రిగూడ

ఆరో తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఈనెల ఆరో తేదీన మర్రిగూడ మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు సకాలంలో హాజరు కావాలని పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.శివ స్వరూపరాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

నేను వున్నా.. అధైర్య పడొద్దు

- ఫోన్‌లో సమాచారమివ్వగానే రేకులు అందజేసిన జయవీర్

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలంలోని తెప్పలమడుగు గ్రామంలో ఇటీవల కురిసిన గాలి వానలకి తెప్పలమడుగు గ్రామానికి చెందిన మద్దిమడుగు కాశయ్య ఇంటిపై కప్పు రేకులు లేచిపోయి విరిగి పోయాయి.కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందడంతో నేను ఉన్నాను.. ఆ ధైర్య పడవద్దు అని భరోసా ఇస్తూ వారికి ఇంటి నిర్మాణంకి మంగళవారం కావాల్సినని రేకులు నాగార్జునసాగర్‌లో గల తన నివాస గృహంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ మెంబెర్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ మహిళామండల అధ్యక్షురాలు చలమల సువర్ణ విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-చందంపేట

మండలంలోని కంబాలపల్లి-ఉస్మాన్‌కుంట గ్రామానికి వెళ్లే రోడ్డులో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కంబాలపల్లి గ్రామంనుండి మంగళవారం అక్రమంగా తరలిస్తున్న 16 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఎస్సై క్రాంతికుమార్ పట్టుకున్నారు.వాహనంతో పాటు డ్రైవర్‌ను పట్టుకుని కేసు నమోదు చేశారు.

బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా శ్రీనివాస్

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా నల్లగొండ జిల్లా ల్యాండ్ సర్వే అధికారి మసన శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నమోజు బాలచారి ,ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్‌గౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు.తన ఎన్నికకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌కు,జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్‌కు, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆకుపచ్చని తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-పెద్దవూర

ఊరూరా మొక్కలు నాటి రాష్ట్రాన్ని ఆకుపచ్చని తెలంగాణగా మార్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీలోని హరితహారం మొక్కలను పరిశీలించి పంపిణీ చేశారు. హరితహారంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాళ్,సర్పంచ్ నడ్డి లింగయ్య, ఎంపీటీసీ పులిమాల కృష్ణారావు, కార్యదర్శులు విజయకుమార్, డాకునాయక్,తదితరులు వున్నారు.

నేటినుండి జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-నాంపల్లి

నేటి నుండి ప్రారంభం కానున్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె కొనసాగుతుందని ప్రజానాట్యంమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి తెలిపారు.మండలకేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు గాదేపాక మరియమ్మ, వైష్ణవి, సులోచన, లక్ష్మమ్మ, ఈరమ్మ, పార్వతమ్మ, రాములమ్మ, నాగమ్మ, రవితేజ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

6నుండి జీపీ కార్మికుల నిరవధిక సమ్మె



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఈనెల 6 నుండి జీపీ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని జిల్లా జేఏసీ ఛైర్మెన్ సిహెచ్. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సమ్మె పోస్టర్‌ను జిల్లాకేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికులకు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదయ్య, పోలె సత్యనారాయణ, జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతెపాక వినోద్ కుమార్, జేఏసీ కన్వీనర్స్ కొండా వెంకటయ్య, వెంకట్ రెడ్డి, కాశిమళ్ల రాములు, ఇరిగి ఎల్లేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : గ్రామపంచాయతీ కార్మికులను, పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు మొగుదాల వెంకటేశం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిజెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని ధోని పాముల గ్రామంలో సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోనాంపల్లి శంకర్,వెంకటాచారి, కృష్ణయ్య, బిక్షమయ్య, వెంకులు, వెంకన్న, అందాలు,,తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవ తెలంగాణ -నకిరేకల్

పెన్షనర్ల అపరిష్కృత సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్ టి ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ గౌరవ అధ్యక్షుడు యానాల కృష్ణారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చాపల అంజిరెడ్డి, కార్యదర్శి పట్టేటి అంజయ్య, జిల్లా నాయకులు కోడి మల్లయ్య, బచుపల్లి ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి పరామర్శ

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని చీమల గడ్డ పద్మశాలి కాలనీకి చెందిన దీకొండ శంభయ్య ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. మంగళవారం టి పి సి సి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ బాధితులని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు చెరుపల్లి సైదులు , పశుపతి , వీరస్వామి , నాగమ్మ , మరియమ్మ , కోట కళమ్మ , ప్రశాంత్ , దీకొండ శ్రీను , భిక్షపతి , పద్మ , వంటెపాక నక్షత్ , భాస్కర్ , పందిరి సతీష్ పాల్గొన్నారు.

దైద రవీందర్ యువసేన ఆధ్వర్యంలో శ్రమదానం

నవతెలంగాణ -నకిరేకల్

పట్టణంలోని 18 వ వార్డు డ్రెయినేజీ కాలువలో చెత్త, రాళ్లతో పూడిక పెరగడంతో మురికి నీరు ప్రవహించక దుర్గంధం వెదజల్లుతుంది. ఆ దుర్గంధం తో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన రవీందర్ యువసేన నాయకులతో కలిసి శ్రమదానం చేసి కాలువలో పేరుకుపోయిన రాళ్ల చెత్తను తొలగించారు. ఆయన వెంట దైద రవీందర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీ

నవ తెలంగాణ- నార్కట్‌పల్లి

ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని ఆ పార్టీ జిల్లా ఇంచార్జి లు ఆదిమల్ల గోవర్ధన్, పంబాల అనిల్ అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలాల పర్యటనలో భాగంగా మంగళవారం నార్కట్ పల్లి, కట్టంగూర్ మండల ఆ పార్టీ రివ్యూ మీటింగ్ నార్కట్ పల్లి వాసవి భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వం అరాచకాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, గద్దెదింపి బహుజన రాజ్యాం సాధించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. బహుజన పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధక్షులు కోడి భీమ్ ప్రసాద్, జిల్లా మైనార్టీ కన్వీనర్ పాషా బాయ్, జిల్లా ఈసి మెంబెర్ గ్యార మారయ్య, నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నార్కట్ పల్లి మండల. అధ్యక్షులు చెరుకుపల్లి శాంతి కుమార్, కట్టంగూర్ మండల ఉపాధ్యక్షులు ఏరు వెంకన్న నార్కట్ పల్లి, కట్టాంగూర్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలను అందించాలి

నవతెలంగాణ-మునగాల

పెంచిన వేతనాలను అమలు చేసి, మధ్యాహ్న భోజన కార్మికులను అన్ని విధాలుగానూ ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం డిమాండ్ చేశారు.మంగళవారం వివిధ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులను కలిసి వారితో మాట్లాడారు.ఈ నెల 10,11,12వ తేదీలలో మండలాల ముందు జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం వండి పెడుతున్నారని తెలిపారు.సకాలంలో బిల్లులు రాక ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెనూ బిల్లులను పెంచాలని కోరారు. కార్మికులకు పీఎఫ్, ఇన్సూరెన్స్, ఐడీ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సరోజన,స్వప్న, ధనమ్మ, మణి, చిన్నసరోజన, మంగమ్మ, లక్ష్మీ, ధనలక్ష్మీ, నాగమ్మ, అమృతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి - సీఐటీయూ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

పట్టణంలో అద్దె ఇండ్లలో ఉంటున్న టైలరింగ్ కార్మికులకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ టైలరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ పట్టణ కమిటీ సమావేశం సుందరయ్య భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం అసంపూర్తిగా ఉందని లబ్ధిదారులు ఎంపిక చేసిన ఇంకా స్వాధీన పరచలేదన్నారు. ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి 120 గజాల చొప్పున పంపిణీ చేయాలని, ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ యూనియన్ పట్టణ అధ్యక్షులు రాపర్తి లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి తాడూరి సంతోష్, కొండ అంజిబాబు, మునగాల శంకర్, గుంటి మనోహర్,బొమ్మరబోయిన సైదులు, మారుతి శివ,తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్య సమితి సభ్యురాలు ఠాకూర్ నీతు సింగ్, నాయకులు చత్రపతి, సంపత్, జయ చందర్, హేమంత్, హరిత, అక్షర, పరశురాం, నాగసాయి, నాంపల్లి మధు, శివ, గౌతమ్, సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌కి ద్వితీయ బహుమతి

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో ఆర్బిఐ లిటరరీ క్విజ్ పోటీ లను మండల స్థాయి నుంచి ఎంపికైన వారికి జిల్లా స్థాయిలో మంగళవారం క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కంబాలపల్లి సింధుజ 10వ తరగతి,. పీక మాలతి 9వ తరగతిలు అత్యంత ప్రతిభ కనబరిచి జి ల్లా స్థాయి ఆర్బీఐ ఫైనాన్స్ లిటరరీ క్విజ్ పోటీలో ద్వితీయ బహుమతి సాధించారు..

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-దేవరకొండ

తమ సమస్యలను పరిష్కరించాలని పెన్షనర్లు మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.స్పందించిన ఎమ్మెల్యే సీఎం కేసీఆర్‌తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, ఆ సంఘం సభ్యులు ఉన్నారు.

ధర్నాకు మద్దతు తెలపాలని వినతి

నవ తెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ , గ్రామ పంచాయతీ సిబ్బందికి జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ సిబ్బంది చేపట్టిన ధర్నాకు, వారి డిమాండ్ కు మద్దతు తెలపాలని కోరుతూ మంగళవారం నక్కలపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి కి ఆ గ్రామ పంచాయతీ సిబ్బంది జిల్లా యాదగిరి,ఈద నాగరాజు, శ్రీపతి యాదయ్య లేఖను అందజేశారు

టూరిజం హోటళ్ల తనిఖీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌లోని తెలంగాణ టూరిజం హరిత హోటళ్లను తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేసారు.హరితహోటల్‌కు వచ్చే పర్యాటకులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఏ అవసరం ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణ టూరిజం హరిత హోటళ్ల అభివృద్ధికై ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం హరిత విజయవిహార్ మేనేజర్ ఎల్ల స్వామికి, సిబ్బందికి భరోసా ఇచ్చారు.

పవన్‌కుమార్ మృతి బాధాకరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

బీజేపీ నాయకులు గోగికార్ పవన్‌కుమార్ గుండెపోటుతో మృతి చెందడం ఎంతో బాధాకరమని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న ఎంపీపీ పవన్ కుమార్ నివాసం వద్ద చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్ కుమార్ సమాజంలో నలుగురితో ఎంతో సన్నిహితంగా ఉండేవాడని ఆయన జ్ఞాపకాలను గుర్తు చేశారు. వీరి వెంట వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వి.వేమన్‌రెడ్డి, కొండమల్లేపల్లి ఉపసర్పంచ్ గంధం సురేష్, వస్కుల బక్కలయ్య,సుధాకర్ పాల్గొన్నారు.